ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 03-05- 2026 | సంపుటి: 17, సంచిక: 31, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

## గ్యాస్ ధరల పెంపుపై

# కేటీఆర్ ఫైర్

### నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీకి పిలుపు

- రాష్ట్రంలో అవినీతి అడ్డగోలుగా పెరిగిందని విమర్శ
- రెండున్నరేళ్ల పాలనలో మోసాలు, కుంభకోణాల ఆరోపణలు
- బీఆర్ఎస్ బలోపేతం పై నేతలకు దిశా నిర్దేశం
- ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలని సూచన



హైదరాబాద్, మే 2 (ప్రజాకలం) : తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదని, ప్రజలు ఇకపై ఆ పార్టీపై నమ్మకం కోల్పోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని, అవినీతి, కుంభకోణాలతో పాలన సాగు తోందని తీవ్రంగా ఆరోపించారు. ఈ పరిస్థితులను గమనించిన ప్రజలు కనీసం మరో 20 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయరని స్పష్టం చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలతో నంది నగర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

తరువాయి 2వ పేజీలో...

## ఉద్యోగుల సంక్షేమానికి

# ప్రాధాన్యత

### పీఆర్సీ నివేదికను త్వరితగతిన అందించండి

- నివేదికపై ఆధారపడి ప్రభుత్వం తుది నిర్ణయం
- రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు రూ.6 వేల కోట్లు విడుదల
- ఉద్యోగ సంఘాలతో ముఖ్యమంత్రి విస్తృత చర్చలు
- ఆరోగ్య భద్రత కార్డులు జూన్ 1లోగా పంపిణీ



హైదరాబాద్, మే 2 (ప్రజాకలం) : హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన కీలక సమావేశం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంబంధాలలో ఒక సానుకూల మలుపుగా నిలిచింది. ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసిన సీఎం, ముఖ్యంగా పే రివిజన్ కమిషన్ (పిఆర్సి) నివేదికను తక్షణమే సమర్పించాలని అధికారుల కమిటీని ఆదేశించినట్లు వెల్లడించారు. ఆ నివేదిక అందిన వెంటనే దాని ఆధారంగా సమగ్రంగా పరిశీలించి పీఆర్సీపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిల చెల్లింపులపై కూడా స్పష్టమైన హామీ ఇచ్చింది. వచ్చే వంద రోజుల్లోనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద సుమారు ?6 వేల కోట్లు విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నిధుల వినియోగంలో ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించే బాధ్యతను ఉద్యోగ సంఘాలకే అప్పగించడం ద్వారా ప్రభుత్వం పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు పలువురు ఎంపీలు, ఉద్యోగ సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలను నిరంతరం పరిష్కరించే దిశగా గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశమై తమ సమస్యలు, సూచనలు ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించాలని సీఎం సూచించారు. ప్రభుత్వం స్నేహపూర్వక ధోరణితో పనిచేస్తోందని, ఉద్యోగుల సంక్షేమం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన ముఖ్య డిమాండ్లపై స్పందిస్తూ, ఉద్యోగులకు అత్యంత అవసరమైన ఆరోగ్య భద్రత కార్డులను జూన్ 1లోగా అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు కావడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని గుర్తుచేస్తూ, వారి కృషిని సీఎం అభినందించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మొదటి నిర్ణయాలు తీసుకున్నామని, ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టినట్లు సీఎం వివరించారు.

తరువాయి 2వ పేజీలో...

## జర్నలిస్టులకు త్వరలో

# ఇండ్ల స్థలాలు ఇస్తాం



- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ఖిలావనపర్తి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవంలో పాల్గొన్న మంత్రి

ధర్మారం, మే 02 : ( ప్రజా కలం ప్రతినిధి ) రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామం లో నిర్వ హించిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం రోజున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల క్యాబినెట్ సమావేశం లో జర్న లిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశం చర్చకు వచ్చిందని త్వరలోనే జర్నలిస్టు మిత్రులకు ఇళ్లస్థలాలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మంత్రి తెలిపారు. 2011-12 లో ఖిలావనపర్తి గ్రామంలో థర్మల్ పవర్ స్టేషన్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ప్రయత్నించ గా జిల్లా పరిషత్ చైర్మన్ గా తాను అడ్డుకున్నానని మంత్రి తెలిపారు.

గ్రామం లో ఒక గజం స్థలం పోకుండా కాపాడానని మంత్రి గుర్తు చేశారు. లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి ప్రత్యేక రథం తయారు చేయించాలని ఇందుకు తనవంతుగా నేను సహక రిస్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో డైనింగ్ హాల్ నిర్మాణానికి ఇప్పటికే రూపాయలు 15 లక్షలు నిధులు విడుదల చేశామని మరో 10 లక్షలు రూపాయల నిధులు విడుదల చేసి డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

# మీ వెంటే మేమున్నాం

### బోదులబండ ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభయం

## మీ కష్టాలను తీరుస్తాం!



పాలేరు మే 02( ప్రజా కలం న్యూస్) నేలకొండపల్లి : “మీ కష్టాలను వినేందుకు, మీ కన్నీళ్లు తుడిచేందుకే ప్రభుత్వం మీ గడప వద్దకు వచ్చింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు మేము విశ్రమించం” అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. శనివారం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో నిర్వహించిన ‘ప్రజాదర్బార్’లో ఆయన పాల్గొని, జనంతో నేరుగా మమేకమయ్యారు.

**అర్హతే ప్రామాణికం.. రాజకీయాలకు అతీతం**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పదేళ్లుగా సామాన్యులు పడుతున్న ఇబ్బందులను గమనించే తమ ప్రభుత్వం ‘ప్రజల వద్దకే పాలన’ను తీసుకువచ్చిందని చెప్పారు. “రాజకీయాలకు అతీతంగా, కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మే నెలాఖరులో రెండో దశ మంజూరు చేస్తాం. ప్రతి సోమవారం నిధులు విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తాం” అని స్పష్టం చేశారు.

**భూ సమస్యలకు చరమగీతం**

భూ సమస్యల ద్వారా రైతులు పడుతున్న ఇబ్బందులను రాబోయే రెండు నెలల్లో పరిష్కరించి, రైతులకు మేలు చేకూరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర్‌తో కలిసి మంత్రి గంటల తరబడి ప్రజల మధ్యే ఉండి వందలాది మంది ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రతి వారం దీనిపై సమీక్ష నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు.

## కిందస్థాయి సిబ్బందితో

# ఫ్రెండ్లీగా ఉండండి

### - ఆర్టీసీ అధికారులతో పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మే 2 (ప్రజాకలం) : ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలకు జరిగిన సమావేశంలో కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## ప్రజల ముంగిటకే

# ప్రగతి ఫలాలు

### కార్పొరేట్ కు దీటుగా సర్కారు వైద్యం

- ధాన్యం కొనుగోలులో కొత్త చరిత్ర రైతన్న ఖాతాల్లోకి 48 గంటల్లోనే నగదు
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు



పెద్దపల్లి,మే 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపల్లి జిల్లా ముందంజలో ఉందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మండలంలోని బండంపల్లి స్వరూప గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

తరువాయి 2వ పేజీలో...

# మా లక్ష్యం సర్వోదయ తెలంగాణ

### సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు : కల్వకుంట్ల కవిత
### పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్యత అంశాలు



హైదరాబాద్, మే 2 (ప్రజాకలం) : తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం. వచ్చాం. అన్ని అడ్డంకులను దాటుకొని తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ ఫ్లాట్ ఫామ్ ను ఏర్పాటు చేసుకున్నాం. 20 ఏళ్ల పాటు సాగిన తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థగా అలాగే కొనసాగుతుందని తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత అన్నారు.

శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు.

కవిత మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపైన తెలంగాణ రక్షణ సేన మాట్లాడుతుంది. పోరాటం చేస్తుంది. తెలంగాణ సాధించుకున్న తర్వాత మనం సర్వోదయ తెలంగాణ కావాలనుకున్నాం. ఇప్పుడు మేము సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా ముందుకు వస్తున్నాం. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నిండటమే సర్వోదయ తెలంగాణ లక్ష్యం. సర్వోదయ తెలంగాణ సాధించటం కోసం మేము పాంచజన్యం అనే ఐదు అంశాలను తీసుకున్నామని అన్నారు.

ఆధర్మం పై యుద్ధం చేసేందుకు శ్రీకృష్ణుడు మోగించిన యుద్ధబేరియే పాంచజన్యం. మేము కూడా అదే స్ఫూర్తితో పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్యత అంశాలను తీసుకున్నాం.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్






2లో

### ఈ నెల 10 న ప్రధాని తెలంగాణ పర్యటన

- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు

# ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి...

ఉద్యోగ సంఘాలకు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునే అవకాశాన్ని కల్పించామని, బదిలీల ప్రక్రియను ఎలాంటి గందరగోళం లేకుండా ప్రణాళికాబద్ధంగా నిర్వహించామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలను కూడా వివాదరహితంగా పూర్తి చేయడం ప్రభుత్వానికి ఒక పెద్ద సాధనగా నిలిచిందని చెప్పారు. అదేవిధంగా గత రెండేళ్లలో 67,760 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు సీఎం గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమంతో పాటు ప్రజా సేవలో నాణ్యత పెంపు లక్ష్యంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సంఘాల డిమాండ్లపై స్పష్టతనిచ్చిన ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ఉద్యోగుల సమస్యలు చాలా వరకు పరిష్కారమయ్యాయని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వం చూపిస్తున్న సానుకూల దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 5న నిర్వహించాల్సిన నిరసన కార్యక్రమాలతో పాటు అన్ని రకాల ఆందోళనలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. మొత్తంగా ఈ సమావేశం ప్రభుత్వం ఉద్యోగుల మధ్య పరస్పర విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్‌లో సమస్యల పరిష్కారానికి ఒక నిర్మాణాత్మక వేదికగా నిలవనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# గ్యాస్ ధరల పెంపుపై కేటీఆర్ ఫైర్

మొదటి పేజీ తరువాయి...

ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమగ్ర చర్చ జరిపిన ఆయన, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై నేతలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అవినీతి పాలనను ప్రోత్సహిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యంగా భూవ్యవహారాలు, మైనింగ్ రంగాల్లో భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని, అధికారంలో ఉన్న మంత్రులే ఈ వ్యవహారాల్లో నేరుగా ప్రమేయం కలిగి ఉన్నారని ఆరోపించారు. ప్రజల సంక్షేమం పక్కనపెట్టి కమీషన్ల కోసం మాత్రమే ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. ఈ అవినీతి పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం పెరుగుతోందని తెలిపారు. ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజలకు భారంగా మారే నిర్ణయాలు తీసుకుంటోందని కేటీఆర్ అన్నారు. గ్యాస్ సిలిండర్ ధరను ఒక్కసారిగా వెయ్యి రూపాయలకు పైగా పెంచడం సాధారణ ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపిందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరిగి, ప్రజల జీవన వ్యయం మరింత భారంగా మారిందని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను వెనక్కి తీసుకుని ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో అవగాహన పెంచి ఈ అంశంపై పోరాటం కొనసాగించాలని సూచించారు. పార్టీ బలోపేతంపై కూడా కేటీఆర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. త్వరలో ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలపర్చాలని సూచించారు. కమిటీల ఏర్పాటు పారదర్శకంగా, సమర్థంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పార్టీ చురుకైన పాత్ర పోషించాలని, అక్రమ ఓటర్ల నమోదును అడ్డుకోవాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారాన్ని దుర్వినియోగం చేసి దొంగ ఓట్లు నమోదు చేయడం లేదా నిజమైన ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఓటు విలువైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా సిద్ధం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గతంలో పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన విజయాలను గుర్తు చేస్తూ పార్టీ నేతలను అభినందించారు. అదే ఉత్సాహంతో ముందుకు సాగితే భవిష్యత్తులో కూడా విజయాలు సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా స్థాయి నాయకులు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మొత్తంగా ఈ సమావేశం ద్వారా పార్టీకి స్పష్టమైన దిశానిర్దేశం లభించిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# ప్రజల ముంగిటకే ప్రగతి ఫలాలు

మొదటి పేజీ తరువాయి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,డీసీపీ రామ్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో పూర్తి స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచి 4 అవార్డులు సాధించిందని,ఓపీ సంఖ్య 280 నుండి 900కు,ప్రసవాలు 40 నుండి 250కు పెరిగినట్లు పేర్కొన్నారు.కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఎంఆర్ స్కాన్,సీటీ స్కాన్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సేవలు ఉచితంగా అందిస్తున్నామని,ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చయ్యే చికిత్సను ఇక్కడ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.ఇతర ప్రాంతాల ప్రజలు కూడా పెద్దపల్లి ఆసుపత్రికి వస్తున్నారని చెప్పారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రం,డయాలసిస్, కార్డియాలజీ,2డి ఎకో వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని,వడ్డీరహిత రుణాలు, వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.ధాన్యం కొనుగోలులో ఎలాంటి కోతలు లేకుండా 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.రైతులు పంట మార్పుపై దృష్టి పెట్టాలని,వరి, మొక్కజొన్నలతో పాటు ఇతర పంటలను కూడా పండించాలని సూచించారు.మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం రైతులకు మద్దతు ఇస్తోందని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,కొత్త రేషన్ కార్డులు,డైట్ చార్జీల పెంపు,ఇందిరమ్మ ఇళ్లు,రూ.500 గ్యాస్ సిలిండర్,ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం,రైతు భరోసా,రైతు రుణ మాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు.ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు.ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు.మే 6న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు,సుమారు 100 కంపెనీలు పాల్గొని 2 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.ప్రజాప్రతినిధులు ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.ధాన్యం కొనుగోలుపై ఎలాంటి అపోహలు అవసరం లేదని,ప్రస్తుతం కొనుగోలు వేగవంతంగా జరుగుతోందని తెలిపారు.వేడి తీవ్రత కారణంగా హమాలి సమస్యలు ఉన్నప్పటికీ రైతులు సహకరించాలని,నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు.డీజిల్,పెట్రోల్ కొరతపై వస్తున్న వదంతులు అసత్యమని, జిల్లాలో తగినంత నిల్వలు ఉన్నాయని తెలిపారు.ప్రతిరోజూ స్టాక్‌లను పర్యవేక్షిస్తూ,ప్రతి పెట్రోల్ బంక్‌పై నిఘా ఉంచినట్లు చెప్పారు. ప్రజలు అవసరానికి సరిపడా మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నానయ్య గౌడ్,పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లా రెడ్డి,సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్,ఆర్డీఓ బి.గంగయ్య,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10 న ప్రధాని తెలంగాణ పర్యటన

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు

మెదక్ : మే 10న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు విచ్చేస్తున్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారి. ఈ పర్యటన సందర్భంగా సుమారు రూ. 7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు వెల్లడించారు. మెదక్ జిల్లా రామాయంపేట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలోఅయన మాట్లాడారు. రామచంద్రరావు మాట్లాడుతూ జహీరాబాద్లో ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ సిటీ, వరంగల్లో టెక్స్టైల్ పార్క్, పీఎం మిత్ర హ్యాండ్లూమ్ పార్క్ వంటి కీలక ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అదేవిధంగా హఫీజ్పేట్, జోగులాంబ ప్రాంతాల్లో రైల్వే స్టేషన్లు, జాతీయ రహదారుల అభివృద్ధి వంటి కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. భవిష్యత్తులో వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, ఎయిర్పోర్ట్ వంటి మరిన్ని ప్రాజెక్టులు కూడా రాబోయే దశలో అమలులోకి తీసుకువస్తారని అన్నారు. ఇక రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దుర్భరంగా మారింది. నెల మొదటి తేదీకి



జీతాలు అందక పోవడం, టీచర్లకు వేతనాలు ఆలస్యమవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి. 2015 తర్వాత పీఆర్సీ బకాయిలు ఇంకా పెండింగ్లోనే ఉన్నాయి. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన ప్రయోజనాలు కూడా ఆలస్యంగా అందుతు న్నాయి. హైకోర్టు జోక్యం చేసుకున్న తర్వాతే, నాలుగు వారాల్లోగా ఇవ్వాల్సిందేనని కోర్టు మొట్టికాయలు వేస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం రాలేదు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తుంది. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి. ఉద్యోగులను కార్పొరేషన్ సిబ్బందిగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలి. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చలేదు. ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడవకూడదు. ప్రకటనలు చేయడం కాకుండా, వెంటనే అమలు చేయడం అవసరం. కార్మిక సంఘాల పోరాటంతో ప్రభుత్వం కొంత వెనక్కి తగ్గి ప్రకటన చేసినప్పటికీ, పూర్తి స్థాయిలో అమలు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ప్రజలు ఇప్పటికీ ఆ హామీల అమలుకై ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా రైతుల పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉంది. నేను స్వయంగా పలు వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించాను. అక్కడ వరి ధాన్యం కుప్పలుగా పేరుకుపోయి ఉండటం, వర్షాల వల్ల పంట నష్టపోవడం వంటి దృశ్యాలు కనిపించాయి. సరైన సమయంలో లారీలు, ట్రక్కులు అందుబాటులో లేకపోవడం వల్ల ధాన్యం లిఫ్టింగ్ ఆలస్యమవుతోంది.కొన్ని చోట్ల రైస్ మిల్లర్లు, మధ్యవర్తులు మరియు కొందరు అధికారులు కలిసి రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# మా లక్ష్యం సర్వోదయ తెలంగాణ

మొదటి పేజీ తరువాయి...

ఇప్పుడు ప్రతిపక్షంగా...రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇవే అంశాలను తీర్చటంలో మా ఫోకస్ ఉంటుంది. మన రాష్ట్రంలో చాలా కుటుంబాల్లో విద్య, వైద్యం కోసమే 60 శాతం ఆదాయం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో సేవింగ్స్, ఎమర్జెన్సీ వస్తే ప్రజల దగ్గర డబ్బు ఉంటే పరిస్థితి లేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఉచిత విద్య అందిస్తున్నప్పటికీ 75 శాతం ప్రజలు ప్రైవేట్ లోనే చదువుతున్నారు. ప్రైవేట్ లో చదివే వారికి కూడా వారు ఎంత వరకు చదువుతారో అంత వరకు కూడా ఉచిత విద్యను అందిస్తాం. అందరికీ ఉచిత విద్య సాధ్యమే. అందుకు అన్ని లెక్కలు వేసిన తర్వాతే మేము ప్రకటించాం. 20 ఏళ్లుగా మీరు నన్ను చూస్తున్నారు. ఇచ్చిన మాట, పట్టిన తోవను విడవకుండా ఉన్న వ్యక్తిని. ఇక వైద్యం విషయంలో కూడా ప్రజల డబ్బంతా దానికే ఖర్చు అవుతుందని అన్నారు.ఆరోగ్యశ్రీలో ఇప్పుడు 10 లక్షల వరకు ఇస్తున్నారు. కానీ మొదట్లో 2 లక్షల రూపాయలే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కానీ ఇప్పుడు 10 లక్షలు ఇవ్వటం కూడా సాధ్యమవుతుంది. ఆరోగ్య శ్రీ దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. విద్యార్థులకు ఫ్రీ మీల్స్ ఉంటే కూడా సాధ్యమా అన్నారు. కానీ అది కూడా సాధ్యమైంది. మన రాష్ట్రంలో క్యాన్సర్ వస్తే డబ్బులు లేక వైద్యం అందక చాలా మంది చనిపోతున్నారు. మూడు లక్షల రూపాయలు కూడా లేక క్యాన్సర్ పేషెంట్లకు వైద్యం చేయించకుండా చాలా కుటుంబాలు సరిపెట్టుకుంటున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల లైఫ్ స్పాన్ పెరుగుతుంటే మనం మాత్రం ఎందుకు ఇలా ఉండాలి? ఎన్ని లక్షలు ఖర్చైనా సరే తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం తెలంగాణ బిడ్డల వైద్యం కోసం వెనకడుగు వేయదు. ఇక రైతు లేనిదే మనకు జీవితం లేదు. అలాంటి రైతుకు గౌరవం దక్కాలి. తెలంగాణలో రైతన్నకు ఆత్మగౌరవం కోసం తెలంగాణ రక్షణ సేన అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికీ కల్లాల దగ్గరే వడ్లు ఉన్నాయి. కొనుగోలు కేంద్రాలు తెరవమని రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి. అసలు రైస్ ను ఎగుమతి చేసే పరిస్థితి ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అందుకోసం ఒక కమిటీ ఏర్పాటు చేసి రైతుల పండించే బియ్యాన్ని ఎక్స్ పోర్ట్ చేయవచ్చు. జనంబాటలో మేము ఒక రైతును కలిశాం. నాలుగు రోజులుగా మక్కాలు కొనటం లేదంటూ కొనుగోలు కేంద్రం వద్దనే ఉన్నానని చెప్పారు. ఆ మరుసటి రోజే ఆ రైతు అదే మక్క కుప్పపై కుప్పకూలి చనిపోయాడు. అంటే మన దేశంలో రైతు ప్రాణానికి విలువ లేకుండా పోయింది. ఆ సంఘటన ఇప్పటికీ కూడా నన్ను కలవరపాటుకు గురిచేస్తోందని అన్నారు.రైతన్నలకు మేలు చేసే విషయంలో మేము చాలా సీరియస్ గా పనిచేస్తున్నాం. ఇక మేము ఎంచుకున్న మరో అంశం ఉపాధి. మన రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్ అయిపోయింది. యూత్ ఏం కోరుకుంటున్నారో ప్రభుత్వానికి అర్థం కావటం లేదు. ఇతర దేశాల్లో ప్రభుత్వాలు అక్కడి యూత్ ఆలోచనలు ప్రోత్సహిస్తుండటంతో తక్కువ వయసులోనే వారంతా మిలియనీర్లు అవుతున్నారు. 18-25 ఏళ్ల లోపు ఉన్న జెన్ జీ ని నేను నమ్ముతున్నా. వారి ఆలోచనకు అండగా నిలవాలని మేము అనుకుంటున్నాం. జెన్ జీ తో పాటు 25-45 ఏళ్ల లోపు పాటు మంచి ఆలోచన తో వస్తే వారికి ప్రభుత్వమే 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణం ఇస్తుంది. యువత జాబ్ చేయటం కాదు. జాబ్ ఇచ్చేలా సిద్ధం కావాలి. మన దగ్గర నుంచి కూడా ఒక గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు రావాలి. మన రాష్ట్రంలో అన్ని సంస్థల నుంచి కూడా పదివేల కోట్ల ఆదాయం రావటం లేదు. ప్రభుత్వం దీనిపై సరైన దృష్టి పెడితే ఒకటి, రెండు కంపెనీలు సక్సెస్ అయిన సరే రాష్ట్రానికి చాలా ఆదాయం వస్తుంది. ఉద్యోగాలకు సంబంధించి మొన్న నేను 4 లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ అంటే చాలా ప్రశ్నలు వచ్చాయి. కానీ ఎస్సీ, ఎస్టీ, ఫిజికల్లీ హ్యాండిక్యాప్ బ్యాక్ లాగ్ పోస్టులు చాలా ఖాళీ ఉన్నాయి. వాటన్నింటినీ నింపి ప్రభుత్వ శాఖలను బలోపేతం చేయాల్సి ఉంది. ఇక సీనియర్ సిటిజన్స్ కోసం కూడా మన దేశంలో ఒక శాఖ ఉండాలని అన్నారు. సీనియర్ సిటిజన్స్ కు ఉన్న హక్కులకు సంబంధించి పోలీసులకు కూడా అవగాహన లేదు. వారి కంప్లైట్ ఇస్తే దాన్ని ప్రత్యేకంగా టేకాఫ్ చేయాల్సి ఉంటుంది. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్ లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదు. మంచి ఆరోగ్యం, ఆలోచన విధానం ఉన్న వాళ్లకు రుణాలు ఇవ్వకపోవటం దారుణం. మా ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. అదే విధంగా నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు కావాల్సిన అన్ని ప్రణాళికలు మా వద్ద ఉన్నాయని వెల్లడించారు.

# కిందస్థాయి సిబ్బందితో ఫ్రెండ్లీగా ఉండండి

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కిందిస్థాయి సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని సూచించారు.సిబ్బందిని వేధింపులకు గురిచేయకుండా ప్రేమతో, సానుకూల దృక్పథంతో పనులు చేయించాలని డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీగా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి అన్నారు. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది.. ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. మే 17 లోగా డిపోలు, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ప్లాంటేషన్, పరిశుభ్రత పాటించాలన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఖమ్మం, మెదక్, రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లందు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్లు సమీక్షించుకోవాలన్నారు. టికెట్‌కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోవాలని.. సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదన్నారు. సంస్థలో ఇంటర్నల్ ఎటాక్ అనేది ప్రమాదకరమైన విషయమని అన్నారు. ప్రతి రెండో మంగళవారం ఆర్టీసీ సిబ్బంది సమస్యలు వినడానికి అన్ని డిపోల్లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని.. డిపో మేనేజర్లు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్లు.. గ్రామ సర్పంచ్ నుంచి మొదలు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంచి ప్రజా సంబంధాలు కొనసాగించాలని సూచించారు. 'ఏదైనా సమస్య మీ స్థాయిలో పరిష్కారం కాకపోతే ఆర్టీసీ ఎండీ స్థాయిలో పరిష్కారం చేద్దాం. సిబ్బంది పట్ల సానుకూలంగా ఉండాలి. మంత్రి నుంచి సిబ్బంది వరకు అందరం కలిసి పని చేద్దాం. ఆర్టీసీ సమ్మెలో కార్మికులు డిమాండ్ చేసిన సమస్యలను పరిష్కారం చేస్తున్నామని.. భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించే దిశగా ముందుకు వెళ్దామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూమ్ సమావేశంలోఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, ఆర్ఎంలు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీఎంలు పాల్గొన్నారు.

**హుస్నాబాద్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం**

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి రాష్ట్ర ముఖ్య మంత్రి సందేశాన్ని ఆర్డీఓ చదివి వినిపించారు. నియోజకవర్గ స్థాయి చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వినిపించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలనుద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల ఐదు నెలల పాలనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరియు రాష్ట్ర మంత్రుల సహకారంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. 250 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతులకు అందించామని, మరణించిన 679 మంది రైతు కుటుంబాలకు 49 కోట్ల 96 లక్షల రూపాయల రైతు బీమా అందించామని, 150 కోట్ల రూపాయలతో 3,515 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా కొన్ని ఇలా నిర్మాణాలు పూర్తిగా మరికొన్ని వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని ఇప్పటివరకు 74 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు వివిధ దశలలో చెల్లించడం జరిగిందని తెలిపారు. 57,963 గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 45 వేల మందికి పింఛను అందిస్తున్నామని పది సంవత్సరాలు కొత్త పింఛన్లను మంజూరు చేయలేదని త్వరలోనే కొత్తగా మరింత మందికి పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కొత్తగా 13000 మందికి రేషన్ కార్డులను మంజూరు చేసి వాటిలో నమోదైన 38 వేలమందికి మరియు పాత కార్డులలో 23 వేల మందిని అదనంగా చేర్చి మొత్తం 61 వేల మందికి ప్రతినెల 6 కిలోల సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధిని కల్పించడమే కాకుండా పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి డబుల్ వెల్ఫేర్ ఎస్సీ సభ్యులను ద్వారా రోడ్లను అభివృద్ధి చేశామని, కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని హుస్నాబాద్ నుండి అక్కన్నపేట వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి టెండర్లు పిలిచామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి నిర్మాణం తన బాధ్యత అని భూ నిర్వాసితులకు త్వరలోనే పేమెంట్ చేసి కాల్వల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. కోహెడ మండలం తంగేళ్లపల్లిలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం వేగంగా జరుగుతుందని, హుస్నాబాద్ పట్టణంలో శాతవాహన ఇంజనీరింగ్ కాలేజీ గత ఏడాది ప్రారంభమైందని కాలేజీ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, మెన్ కు, ఉమెన్ కు ప్రత్యేకంగా హాస్టల్ నిర్మాణం చేస్తామని తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా ఎల్లమ్మ చెరువు, అర్బన్ పార్క్, పట్టణ సుందరికరణతో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్నామని, విద్యాభివృద్ధిలో భాగంగా ఏటిసి సెంటర్ నిర్మాణం, న్యాక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని, 250 పడకలతో ఆసుపత్రి అభివృద్ధి చెందుతుందని మెడికల్ కాలేజ్ కూడా సాంక్షన్ చేసుకొని పీజీ తో ప్రారంభిస్తామని అన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసం 540 హోటల్లలో మరియు 250 స్వయం సహాయక సంఘాలకు స్టీల్ బ్యాంకులను పంపిణీ చేశామని వాటిని ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి గంగపుత్ర గుండ్ల సంఘం అధ్యక్షునిగా సుంకేటి విజయ్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 02 (ప్రజాకలం) గంగపుత్ర గుండ్ల సంఘం అధ్యక్షునిగా సుంకేటి విజయ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గంగపుత్ర కుల సంఘ సభ్యులు అధ్యక్షుడి తోపాటు సంఘం కార్యవర్గాన్ని కూడా ఈ సందర్భంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా సుంకేటి గంగాధర్, వాల్గొట్ విజయభాస్కర్, ఆర్మూర్ నరసయ్య,సుంకేటి రమేశ్, ఉపాధ్యక్షులుగా మహేశ్,ప్రధాన కార్యదర్శి సుంకేటి ధర్మరాజు, కార్యదర్శిగా వల్గోట్ కమలాకర్, కోశాధికారిగా సుంకేటి గణేశ్, కార్యవర్గ సభ్యులుగా ఆర్మూర్ గంగాధర్, ఆర్మూర్ అనిల్, సోమేశ్వర్, అర్మూర్ల నరేశ్, ఆర్మూర్ గిరిధర్ లను ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గం సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అర్మూర్ నరసయ్య,వాల్గొట్ గంగాధర్, చిట్యాల అశోక్, వాల్గొట్ కృష్ణ, ప్రసాద్ చిట్యాల, రాణ ప్రతాప్, ఆర్మూర్ రవి, మహేశ్, సుంకేటి నితిన్, చిట్యాల అరుణ్, అర్మూర్ అరుణ్, వాల్గోట్ రాహుల్, నితిన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## గుల్లకోట రైతు వేదిక వద్ద రైతు ముంగిట్లో పొలాస పరిశోధన శాస్త్రవేత్తలు



ఎండపల్లి, మే 02 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలం గుండ్లకుంట గ్రామం లో రైతు వేదిక వద్ద రైతు ముంగిట్లో పొలాస శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి పొలాస పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి స్పందన బట్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవ సాయం, పచ్చిరొట్ట పంటల సాగు, నేల ఆరోగ్యం, పంట సాగు నీటి యాజమాన్యం, మార్కెట్లో గిరాకీ ఉన్న సన్న వరి రకాలు పై రైతుల కు అవగాహన కల్పించటం జరిగింది. అలాగే శాస్త్రవేత్త ఎన్ సుమలత వివిద పంటల లో చీడపీడల నివారణ, రసాయన మందులు ఎలా వాడాలో తెలియచేశారు. వరి పంట కోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చకుండా నేల లో కలియదు న్నటం వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్ ఇ ఓ వంశీ క్రిష్ణ ఉద్యాన పంటలోని సబ్సిడీలు, పసుపు, పండ్లతోటలు గురించి వివరించారు. ఈ కార్య క్రమం లో మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, వ్యవ సాయ విస్తరణ అధికారి సుత్రపు లావణ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, వివిద గ్రామాల ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజాకలం) మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ కమిషనర్ గా నియమితులైన డి శ్రీనివాస్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ డి శ్రీనివాస్ గౌడ్ ను కార్యాలయ ఉన్నతాధికారులు సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయా ఉన్నతాధికారుల సహకారం పాలకవర్గం, ప్రజల సహకారంతో స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని అన్నారు.

## మౌంట్ కోసియాస్కోను అధిరోహించిన తండ్రీకొడుకులు

### - అభినందించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,మే 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీకి చెందిన తండ్రీకొడుకులు లెంకల మహిపాల్ రెడ్డి,లెంకల వివేకానంద రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు.ఆస్ట్రేలియా ఖండంలోనే అత్యంత ఎత్తైన మౌంట్ కోసియాస్కో 2,228 మీటర్లు.శిఖరాన్ని శనివారం విజయవంతంగా అధిరోహించారు. గతంలో ఐరోపా ఖండంలోని మౌంట్ ఎల్‌బ్రస్‌ను అధిరోహించిన వీరు,తాజాగా కోసియాస్కోను జయించి తమ పట్టుదలను చాటారు.ఏప్రిల్ 30న యాత్ర ప్రారంభించిన వీరు,మే 2 సాయంత్రం ఆస్ట్రేలియా కాలమానం ప్రకారం 6:30 గంటలకు శిఖరాగ్రానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో ఎస్ ఫర్ లైఫ్-సే నోటు డ్రగ్స్ నినాదంతో కూడిన బ్యానర్‌ను ప్రదర్శించి సామాజిక చైతన్యాన్ని చాటారు.కేవలం 15 ఏళ్ల వయసులోనే వివేకానంద రెడ్డి ఈ సాహసయాత్ర పూర్తి చేయడం విశేషం.అంతర్జాతీయ స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టిన వీరిని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,జిల్లా యువజన క్రీడల అధికారి సురేష్ అభినందించారు.



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ స్థాయి సమావేశం

### - ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతామన్న మంత్రి

### - ధర్మపురి టెంపుల్ సిటీ మాస్టర్ ప్లాన్ అమలు ఫైనల్ : జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



ధర్మపురి, మే 02 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ స్థాయి సమావేశం రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు అందించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్య క్రమానికి శ్రీకారం చుట్టారని అధి కారులు ప్రజా ప్రతినిధులు సమ న్వయం చేసుకొని ముందుకు సాగాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శనివారం రోజున ధర్మపురి నియోజకవర్గస్థాయి సమావేశం ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇందు లో భాగంగా ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలతో పాటు ఎన్నికల మేనిఫెస్టో లో చేర్చని పథకాలను సైతం అమలు చేస్తు న్నామని మంత్రి తెలిపారు. గతం లో ఎన్నడులేని విధంగా నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తుందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో సుమారు 450 కోట్ల అంచ నాలతో ధర్మపురిలో పుష్కర ఘాట్లు ఇతర మౌలిక సదుపాయా ల కోసం అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని మంత్రి తెలిపారు. తొలి విడత టైర్ వన్ ద్వారా రూపాయలు 115 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గం లో రూపాయలు 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు ధర్మపురికి డిగ్రీ కాలేజీ మంజూరు చేయించామని మంత్రి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ధర్మపురి నియోజకవర్గ విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసు కొని అడ్మిషన్లు పొందాలని మంత్రి సూచించారు. గడిచిన రెండున్నర ఏళ్ల ప్రజా పాలనలో ధర్మపురి నియోజకవర్గంలోని 474 రైతులకు రైతు బీమా పథకం ద్వారా రూపాయలు 18 కోట్ల 7 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు భరోసా పథకంలో 1,21,851 మంది రైతులకు రూ 188 కోట్ల 48 లక్షలు అందజేసినట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గం లోని 21, 917 మంది రైతులకు రూపా యలు 161 కోట్ల 82 లక్షల రుణమాఫీ చేసినట్లు మంత్రి తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన వ్యవ సాయ యాంత్రీకరణ ను తిరిగి ప్రారంభించిన ప్రభుత్వం ధర్మపురి నియోజకవర్గాల్లోని 124 మంది రైతులకు 54 లక్షల 35 వేల విలువైన వ్యవసాయ యంత్రాల ను అందజేసినట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో 3104 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసి 139 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి వివరించారు. గృహజ్యోతి పథకం లో 49వేల 444 మంది లబ్ధిదారులకు 200 లోపు యూనిట్లకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు మంత్రి వివరించా రు. చేయూత పెన్షన్ పథకం ద్వారా 49 వేల 299 మంది లబ్ధిదారులకు 10 కోట్ల 97 లక్షల రూపాయలను జమ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి పథకంలో 2862 మందికి పదికోట్ల 91 లక్షలు రూపాయలు అందించి నట్లు మంత్రి తెలిపారు. నియోజ కవర్గం లో 15,835 మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింద ని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నామని మంత్రి వివరించారు. ఎన్నికల సమయం లో ఇచ్చిన ప్రతి గ్యారెంటీలను అమలుచేసి తీరుతామని మంత్రి తెలిపారు. నియోజకవర్గం లోని రైతులు పండించిన దాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నియో జకవర్గం లో మక్కజొన్న రైతులకు మద్దతు ధర చెల్లించడానికి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతి లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ను మంత్రి ఈ సందర్భంగా సన్మానించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ ఎం సత్యప్రసాద్ మాట్లాడుతూ ధర్మపురి టెంపుల్ ను సిటీ మాస్టర్ ప్లాన్ ఫైనల్ అయినట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. ఇందుకు సంబంధించిన డ్రాయింగ్స్ పూర్తి కావడంతో త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ధర్మపురి టెంపుల్ సిటీ మాస్టర్ ప్లాన్ పనులను ప్రారంభి స్తామని కలెక్టర్ తెలిపారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు అంగవైకల్యా లు రాకుండా ఇప్పటికే పరీక్షలు నిర్వహించామని జగిత్యాల జిల్లాలో ఆర్బీ ఎస్కే ద్వారా చిన్నా రులకు వైద్యం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ధర్మపురి లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డిగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకొని అడ్మిషన్లు పొందాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ధర్మపురి నియోజక వర్గం లోని పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలతో చేపట్టిన స్వచ్ఛ గోదావరికి మంచి స్పందన లభిస్తుందని నాగలక్ష్మి తెలిపారు. మంత్రి సలహాలు సూచనలతో ముందుకు సాగుతూ ధర్మపురి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని వేముల నాగ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు నియోజకవర్గం లోని పలు గ్రామాల సర్పంచులు ముఖ్య నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వేగంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి



### - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 02 (ప్రజాకలం) వెంటనే అధికారులు స్పందించి వేగంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల జిల్లా ఉన్నతాధికారులకు సూచించారు. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్, ఆత్మకూర్ గ్రామాల్లో ఐకేపీ, పాక్స్ కొనుగోలు కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కోతలు పూర్తి చేసి తెచ్చిన వరి కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉండగా, ఎక్కడ పోసిన ధాన్యం అక్కడే నిల్వ ఉండిపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు గడిచినా ఇప్పటికీ సక్రమంగా ధాన్యం కొనుగోలు జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. రైతులు రోజులు గడుపుతూ కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని, మ్యాచర్ వచ్చినా సరైన విధంగా కొనుగోలు చేయడం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతులకు ఎలాంటి ఆదరణ లేకుండా పోయిందని, సమయానికి యూరియా, రైతుబంధు సాయం అందించడంలో కూడా విఫలమైందని అన్నారు.ఇప్పుడు పండించిన ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు మరింత నష్టపోతున్నారని, వర్షాలు పడితే వరి పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ సమస్యపై అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత గారితో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## నిబంధనల 'కోట'లో మట్టి రవాణా

### - ఇటుక బట్టీలకు మట్టి తరలింపుపై కఠిన నిబంధనలు

### - మానేరువాగు పరిధిలో ఇసుక తవ్వకాలకు అనుమతి లేదు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మే 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో ఇటుక బట్టీలకు చెరువుల నుండి మట్టి రవాణాపై కట్టుదిట్టమైన నియంత్రణలతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మట్టి,ఇసుక రవాణాపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొని మాట్లాడుతూ నీటి మట్టం తక్కువగా ఉన్న చెరువుల నుండి మట్టి తవ్వకాలకు గత సంవత్సరం సెస్ వసూలు చేసి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు.ఇదే విధానాన్ని ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ప్రస్తుతం కొదురుపాక చెరువు,రాయకుంట చెరువు,ముత్తారం చెరువుల నుండి మట్టి రవాణా కోసం 15 ఇటుక బట్టీలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.ప్రారంభ దశలో ఈ మూడు చెరువులకు మాత్రమే అనుమతులు ఇస్తామని స్పష్టం చేశారు.నీరు లేని చెరువులను మాత్రమే మట్టి తవ్వకాలకు పరిగణనలోకి తీసుకుని, సాగునీటి శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్ఓసీలు మంజూరు చేయాలని ఆదేశించారు.మట్టి రవాణాపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు.ప్రతి వాహన రవాణాను ఫోటోగ్రఫీ చేయాలని,ప్రతి వాహనానికి రసీదు జారీ చేయాలని



తెలిపారు.వాహనాలు అధిక లోడుతో రవాణా చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ మట్టి,ఇసుక తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.మానేరువాగు పరిధిలో పెద్దపల్లి వైపు ఎలాంటి ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవని,కరీంనగర్ వైపు జరుగుతున్న తవ్వకాల నేపథ్యంలో అక్కడి జేసీబీలు పెద్దపల్లి వైపు రాకుండా కఠినంగా హెచ్చరించాలని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే జేసీబీలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.ఈ అంశంపై జేసీబీ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో గనుల శాఖ అధికారి శ్రీనివాస్,ఆర్డీఓలు సురేష్,బి.గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల ఆరోగ్యమే మా బాధ్యత

### - వన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి

### - పిట్టల ఎల్లయ్య పల్లెలో ఉచిత మెగా వైద్య శిబిరం



పెద్దపల్లి,మే 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రజల ఆరోగ్యమే తమ ప్రథమ బాధ్యత అని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని కరీంనగర్ వన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో వన్ హాస్పిటల్ బృందం,గ్రామ సర్పంచ్ పిట్టల రవికుమార్,గ్రామ పెద్దల సహకారంతో ఏర్పాటు చేసిన భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సరైన వైద్య వసతులు లేక ఇబ్బందులు పడుతున్న సామాన్యుల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టామని,ప్రజలు తమ ఆరోగ్యంపై అవగాహన పెంచుకుంటూ ఇలాంటి సువర్ణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచితంగా జనరల్ మరియు స్పెషలిస్ట్ పరీక్షలు నిర్వహించి,రోగులకు అవసరమైన ప్రాథమిక మందులను ఉచితంగా అందజేశారు.అదేవిధంగా నిత్య జీవితంలో పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత,గాయకులు పొద్దుపొడుపు శంకర్,సర్పంచ్ రవికుమార్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,వన్ హాస్పిటల్ వైద్య బృందం,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ విధుల్లో అజాగ్రత్త వద్దు

### - ఎస్ఈ వి.గంగాధర్ - విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు

పెద్దపల్లి,మే 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) విద్యుత్ క్షేత్రస్థాయి విధుల్లో భద్రతా ప్రమాణాలు పాటించడం అనివార్యమని, చిన్నపాటి నిర్లక్ష్యం ప్రాణాలకే ముప్పు తెస్తుందని ఎస్ఈ వి.గంగాధర్ హెచ్చరించారు.శనివారం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్లో పెద్దపల్లి,ధర్మారం సబ్ డివిజన్ల సిబ్బందికి నిర్వహించిన విద్యుత్ భద్రతా వారోత్సవాల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు చేస్తూ,పనుల సమయంలో రక్షణ కవచాలను ధరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు.అనంతరం డాక్టర్ నిషా మాట్లాడుతూ విద్యుత్ షాక్‌కు గురైన బాధితులకు అత్యవసర సమయంలో ప్రాణదానం చేసే సిపిఆర్ విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు.ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించి బాధితుడికి ప్రథమ చికిత్స అందించడం ద్వారా మరణాల రేటును తగ్గించవచ్చని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ప్రమోద్ కుమార్,డిఇలు బాలయ్య,రాజ బ్రహ్మచారి,ఏడిఇ ఆంజనేయరావు,ఏఓ శ్రీనివాస్‌తో పాటు ఉభయ సబ్ డివిజన్ల ఏఈలు,సబ్ ఇంజనీర్లు మరియు ఓ అండ్ ఎమ్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా కలం
ఆదివారం, మే 3, 2026

# పెట్రోలియం ఉత్పత్తులపై రేషనింగ్

నెల క్రితం అంతర్జాతీయంగా తలెత్తిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యుద్ధ మేఘాల నేపథ్యంలో భారత ఇంధన భద్రతపై నీలి నీడలు కమ్ముకున్నాయి. యుద్ధం ప్రారంభమైన సమయంలో భారత్ వద్ద సుమారు 66 రోజుల వినియోగానికి సరిపడ చమురు నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, గత నెల రోజులుగా అంతర్జాతీయ సరఫరా వ్యవస్థ దెబ్బతినడం, ప్రధాన సముద్ర మార్గాల్లో రవాణాకు ఆటంకాలు కలగడం వల్ల దిగుమతుల్లో కొంత జాప్యం చోటుచేసుకుంది. ఫలితంగా సరఫరాకు అంతరాయాలు ఏర్పడుతున్నాయి.భారత్ తన చమురు అవసరాలలో దాదాపు 85 శాతం దిగుమతుల పైనే ఆధారపడుతోంది. యుద్ధానికి ముందు రోజుకు సగటున 4.5 నుంచి 5 మిలియన్ బారెళ్ల ముడి చమురును మనం దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ, ప్రస్తుత సరఫరా ఆటంకాల వల్ల ఈ దిగుమతుల్లో 10 నుంచి 15 శాతం వరకు లోటు కనిపిస్తోంది. రష్యా నుంచి వచ్చే చమురు రవాణా మార్గాల్లో బీమా ,షిప్పింగ్ సమస్యలు తలెత్తడం, గల్ఫ్ దేశాల నుంచి వచ్చే సరఫరాలో జాప్యం జరగడం వల్ల రిఫైనరీలకు అందే ముడి చమురు పరిమాణం తగ్గింది. ఈ లోటును పూడ్చేందుకు ప్రభుత్వం గయానా , బ్రెజిల్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నప్పటికీ, రవాణా ఖర్చులు పెరగడం సవాలుగా మారింది.దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత వస్తుందని ఈ కారణంగానే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం ప్రస్తుతం ఎటువంటి తక్షణ కొరత లేదని, ప్రజలు భయాందోళనతో కొనుగోళ్లు చేయవద్దని విజ్ఞప్తి చేస్తోంది. అయితే, రిటైల్ మార్కెట్‌లో డిమాండ్‌కు సరిపడా సరఫరా చేయడంలో కొన్ని చమురు కంపెనీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు క్షేత్రస్థాయి నివేదికలు చెబుతున్నాయి. చమురు ధరలు బారెల్ కు 100 డాలర్ల మార్కును దాటి స్థిరంగా కొనసాగితే, భారత్ వంటి దిగుమతి దేశాలపై ద్రవ్యోల్బణ భారం విపరీతంగా పెరుగుతుంది.పశ్చిమాసియాలో పరిస్థితులు మారకపోతే ఇంధన రేషనింగ్ వంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి రావచ్చు. రాబోయే రెండు వారాల్లో దిగుమతులు మళ్ళీ గాడిలో పడతాయని, కేంద్రం రష్యా , ఇతర దేశాలతో జరుపుతున్న చర్చలు సఫలమైతే పెట్రోల్, డీజిల్ కొరత సమస్య తలెత్తదని కేంద్రం నమ్మకంతో ఉంది. కేంద్ర ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం.. పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినట్లుగా వస్తున్న ఊహాగానాల్ని కొట్టిపారేసింది. మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ నాచురల్ గ్యాస్ విభాగం నుంచి ధరల పెంపునకు సంబంధించి ఎలాంటి ప్రకటనా రాలేదని.. నకిలీ ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేసింది. ఈ మేరకు ఫేక్ సోషల్ మీడియా పోస్టుల్ని కోట్ చేస్తూ.. సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'ఈ ఆర్డర్ నకిలీది. భారత ప్రభుత్వం ఇలాంటి ఉత్తర్వుల్ని అసలు జారీ చేయలేదు.' అని అందులో పేర్కొంది. ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ లీడర్లు ఈ నకిలీ పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది.దేశంలో పెట్రోల్ ధర రూ. 10, డీజిల్ ధర రూ. 12.50 పెరిగినట్లు.. భారత పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ నుంచి సర్క్యులర్ వచ్చినట్లుగా ఉన్న ప్రెస్ నోట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. దీనినే నకిలీది అని కేంద్రం స్పష్టం చేసింది. ఇలాంటి నకిలీ వార్తల్ని, ప్రకటనల్ని నమ్మొద్దని.. ఇలాంటి వార్తల్ని ధ్రువీకరించుకునేందుకు ఎల్లప్పుడూ అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్లు, ఛానెళ్లను చూడాలని స్పష్టం చేసింది. దేశంలో ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగానే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 94.77 గా ఉండగా.. డీజిల్ రూ. 87.67 పలుకుతోంది. ముంబైలో పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా రూ. 103.54, రూ. 90.03 వద్ద ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో లీటర్ పెట్రోల్ ధర రూ. 107.46 వద్ద ఉండగా.. డీజిల్ ధర రూ. 95.70 వద్ద ఉంది. దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో చూస్తే.. హైదరాబాద్‌లోనే ధరలు ఎక్కువగా ఉన్నాయి.దేశంలో ఇటీవల 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 29నే బెంగాల్‌లో చివరి దశ పోలింగ్‌తో.. ఎన్నికలు ముగిశాయి. ఈ క్రమంలో.. కొద్ది రోజుల ముందు నుంచే దేశంలో.. ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరల్ని కేంద్రం పెంచుతుందని వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేం ఉండదని.. పెట్రోలియం మంత్రిత్వ శాఖ, కేంద్రం కూడా బదులిస్తూ వచ్చాయి.అమెరికా- ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో చమురు రవాణాకు కీలకంగా ఉన్న హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. మరోవైపు ఇరాన్ ఓడరేవుల్ని అమెరికా దిగ్బంధించింది. అక్కడ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొంది. భారత్‌లోనూ నిల్వలు తక్కువగా ఉన్నాయి. క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. ఒకవైపు.. కొన్ని పెట్రోల్ బంకులు రద్దీగా కనిపిస్తుంటే.. కొన్ని నో స్టాక్ బోర్డులతో దర్శనమిస్తున్నాయి. దీంతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదే సమయంలో ధరల్ని పెంచుతుందని ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం క్రూడాయిల్ ధర ఏప్రిల్ 30న.. 125 డాలర్ల మార్కును చేరి.. నాలుగేళ్ల గరిష్ఠానికి చేరింది.అటు సరఫరాను పునరుద్ధరించడం, ఇటు ధరలను అదుపులో ఉంచడం ప్రభుత్వానికి కత్తి మీద సాములా మారింది. ప్రస్తుతానికి భయపడాల్సిన పని లేకపోయినా, అంతర్జాతీయ పరిణామాలను బట్టి రాబోయే రోజుల్లో ఇంధన పొదుపు మంత్రం పాటించక తప్పని పరిస్థితి కనిపిస్తోంది.






# మహమ్మద్ అజీమ్ జన్మదిన సందర్భంగా అన్నదానం

### - సేవతో మానవత్వాన్ని చాటిన అజీమ్ జన్మదిన వేడుకలు

### - పేదలు, నిరాశ్రయులకు ఆహారం పంపిణీ - "సేవే పరమో ధర్మం" సందేశంతో కార్యక్రమం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 02 (ప్రజాకలం) పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మహమ్మద్ అజీమ్ టి యూ డబ్ల్యు జె ఐజేయు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేదలు, నిరాశ్రయులు, భక్తులకు ఆహారం పంపిణీ చేస్తూ మహమ్మద్ అజీమ్ మానవత్వాన్ని చాటుకున్నారు. సేవే పరమో ధర్మం అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ సమాజంలోని అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తన పట్ల ఉన్న అభిమానంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి అధ్యక్షుడు డాక్టర్ బూరం సంజీవ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేశ్, ఏశమేని గణేశ్, ముత్యాల రమేష్, సాజిద్, అబూజర్, పుల్ల శ్రీనివాస్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ

# మహమ్మద్ అజీమ్ జన్మదిన వేడుకలు




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి (జగిత్యాల), మే 02 (ప్రజాకలం) : టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి అధ్యక్షుడు డా. బూరం సంజీవ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేష్, రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, ఓంకారి శ్రీనివాస్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమార్, అమ్ముల ప్రవీణ్, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుతుబుద్దీన్ పాషా, పట్టణ 20వ వార్డు కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీ తో హిందూ సమ్మేళన విస్తృత ప్రచారం



వెల్గటూర్, మే 02 : ( ప్రజా కలం ప్రతినిధి )జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండల కేంద్రం లో శనివారం రోజున జిల్లా పరిషత్ పాఠశాల లో నిర్వహించనున్న హిందూ సమ్మేళన సమితి కార్యక్రమానికి ముందస్తుగా శనివారం బైక్ ర్యాలీతో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు మండల కేంద్రం లోని అన్ని వార్డుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను పంపిణీ చేస్తూ హిందూ సోదరులందరికీ ఆహ్వాన పత్రాలను అందజేశారు. వార్డుల్లో కోలాట భజన బృందం పాటలు పాడుతూ, సందడి చేశారు. ఈ కార్యక్రమం లో హిందూ సమ్మేళన అధ్యక్షులు బందెల రమేష్, బండారి గంగాధర్, ధర్మజి గంగారాం, గట్ల రాజేందర్, గుంత శ్రీనివాస్, సింగం పవన్, గట్ల వంశీ క్రిష్ణ (కిట్టు), హనుమాన్ దీక్షా పరులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల కు ముందు విషాదం

### -వడదెబ్బతో మహిళ మృతి - ఎండల తీవ్రత పెరుగుదల తో ఎండపల్లి మండలం లో మరో ప్రాణ నష్టం

ఎండపల్లి, మే 02 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామం లో తేదీ 01.05.2026 శుక్రవారం రోజున జాగటి రాధ వడదెబ్బ తగలడం తో ధర్మారంలో ప్రైవేట్ హాస్పిటల్ లో తరలించగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ప్రభుత్వ హసుపత్రికి తరలించారు. ఎండలు తీవ్ర ప్రభావం మరో విషాదానికి దారితీసింది. గ్రామానికి చెందిన జాగటి రాధ వయస్సు (54) సంవత్సరాలు వడదెబ్బకు గురై మృతి చెందడం స్థానికంగా కలచివేసింది. ఇటీవల పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా అస్వస్థత కు లోనైన రాధ ఒక్క సారిగా కుప్పకూలగా కుటుంబ సభ్యులు వెంటనే హసుపత్రికి తరలించారు. అయితే వైద్యుల



చికిత్స పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ముఖ్యంగా ఈ ఘటన మరింత బాధాకరంగా మారడానికి కారణం ఆమె కుటుంబం లో త్వరలో జర గాల్సిన వివాహ వేడుకలు ఈ నెల 8వ తేదీన ఇంట్లో శు భకార్యం జరగాల్సి ఉండగా అనూహ్య ఘటనతో ఆ వేడుక వాయిదా పడింది. ఆనందోత్సాహాలు నెలకొనాల్సిన కుటుంబం లో ఒక్కసారిగా దుఃఖం అలుము కోవడంతో బంధువులు, గ్రామస్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఘటనతో ఎండల తీవ్రతపై మరోసారి అప్రమత్తత అవసరం స్పష్ట మవుతోంది. అధిక ఉష్ణో గ్రతల సమయం లో బయటకు వెళ్లడాన్ని తగ్గించడం చాలా అవసరమని శరీరానికి తగినంత ద్రవాలు అందించడం తలపై రక్షణ తీసుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించా లని వైద్యులు సూచిస్తున్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో
# సమర్థ-శిక్షణ శిబిరం




ధర్మారం, మే 02 : ( ప్రజా కలం ప్రతినిధి )

హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించిన సమర్థ సేవాదళ్ శిక్షణ శిబిరం లో చివరి రోజైన కార్యక్రమం లో తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ అధ్యక్షన జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిధులు ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాలు జీదేశాయి పాల్గొనడం జరిగింది ఈ దేశ స్వతంత్య్రం కోసం పోరాటం చేసినది బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలుచేసి నిరంతర కార్యక్రమాలు చేసి దేశ పౌరులందరినీ ఏకం చేసి ఉప్పు సత్యాగ్రహం స్వదేశీ వస్తువులు వాడాలని బ్రిటిష్ వారు గాంధీని నెహ్రూను పటేల్ ను జైలులో నిర్బంధించిన వారు భయపడ లేదు స్వతంత్య్రం మా జన్మ హక్కు అని ఆత్మవిశ్వాసంతో ప్రజలను ఏకం చేసి స్వతంత్రయం ఉద్యమంలో పాల్గొనే విధంగా చేసినారు మన పోరాటాలకు ఆంగ్లేయులు బయపడి 1947 లో ఆగస్టులో వదిలిపెట్టి దేశానికి స్వతంత్రాన్ని ఇస్తున్న మని చెప్పి వదిలి వెళ్ళింద్రు ఈ దేశంలో ఇంత పెద్ద పోరాటం చేసిన పార్టీ కాంగ్రెస్ ఎన్నో త్యాగాలు ఎన్నో ఆటంకాలు మరెన్నో త్యాగాలు ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయకుంటే ఇప్పుడు మనం అనుభవిస్తున్న స్వతంత్రయం దక్కెది కాదు అసలు ఏ ఉద్యమాలు చేయని మతత్వ బీజేపీ ఈ దేశాన్ని సర్వ నాశనం చేస్తుంది వచ్చే ఎన్నిక లో బీజేపీ ని గద్దెదించి దేశ అభి వృద్ధిని దేశ సంక్షేమన్ని అన్ని విధలా అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీ ప్రజలు దీవించి గెలిపించిన అభివృద్ధికి బాటలు వేయాలని కోరుకోవడం జరిగింది. రాజ్యాంగ పాలలను ఎస్సీ ఎస్టీ మైనార్టీ లకు ఈ దేశ ప్రజలందరికి అందెల కృషి చేసింది బీజేపీ వారు మత తత్వం కులతత్వం రెచ్చ గొడకు ఈ దేశాన్ని తిరోగమనం లోకి తీసుకోని పోతుంది కావున తగిన బుద్ది చెప్పాల్సి ఉ ంది. ఈ కార్య క్రమం లో పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నుండి చొప్పదండి మల్లేశం, సంగేమ్ రాజకుమార్, చొప్పదండి సతీష్, ఇంజపురి కుమార్ సేవాదళ్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 02 (ప్రజాకలం) గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మెట్ పల్లి ఎస్సై పి కిరణ్ కుమార్ తెలిపారు



ఆయన కథనం ప్రకారం...మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగుంట శివారులో (40) నుండి (45) సంవత్సరాలు గల గుర్తు తెలియని మగ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా చికిత్స నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వానువత్రికి తరలించినట్లు వెల్లడించారు. అతను చికిత్స పొందుతూ మేన మృతి చెందారని, మృతునికి వడదెబ్బ తగలడం వలన చనిపోయినట్లు తెలుస్తోందన్నారు. నిన్నటి నుండి ఈ రోజు వరకు మృతుని బందువుల గురించి ఆరా తీయగా ఎటువంటి ఆచూకి లభించలేదని, మృతునికి బంధువులు ఎవరూ రానందున మున్సిపల్ జవాన్ గా పని చేస్తున్న నిజాముద్దీన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించనట్లు పి కిరణ్ కుమార్ తెలిపారు.

## ఉపాధి హామీ పథకాన్ని కూలీలు
# సద్వినియోగం చేసుకోవాలి



మల్లూర్, మే 02 ప్రజాకలం ప్రతినిధి... మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కల్పించే పనులను కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ క్రాంతి కుమార్ కోరారు. శనివారం తడివర్ర, మల్లారం గ్రామ పంచాయతీల పరిధిలో జరుగుతున్న ఫిష్ బ్రీడింగ్, వాటర్ హార్వెస్టింగ్ పనులను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కూలీలు కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు రూ. 307 చొప్పున, 100 రోజులకు గాను ఒక జాబ్ కార్డుపై రూ. 30,700 వరకు వేతనం పొందవచ్చని వివరించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రతి పని ప్రదేశంలో కూలీల కోసం మంచినీరు, నీడ పందిరి,మెడికల్ కిట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తాడిచర్ల సర్పంచ్ స్వామి పని ప్రదేశంలో కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య, పంచాయతీ కార్యదర్శి చెల్లల రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు మేడగాని రాజయ్య, సుమలత, మేట్లు మరియు కూలీలు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం

వాజేడు మే 02( ప్రజాకలం) మండలం పరిధిలోని కోరకల్ గ్రామంలో, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం గ్రామస్తులు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున మొదటి రోజు లో భాగంగా కోరకల్ గ్రామానికి శ్రీలక్ష్మి,భూలక్ష్మి, శ్రీ భువనేశ్వర



స్వామి నవేత, మరియు ఎర్రమ్మ పోచమ్మ, మైసమ్మ, నాగులమ్మ,గ్రామ దేవతలకు గ్రామ తోరణం గ్రామ స్తులచే పురోహితులు నిర్వహించారు. అలాగే బొడ్రాయి పండుగ రెండోరోజు భాగంగా కోరకల్ గ్రామంలో యాగశాల నందు గ్రామ పుణ్య దంపతులచే పురోహితులు ఉదయం హోమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామ మహిళలచే కుంకుమ పూజ చేయించారు. అలాగే ఆదివారం రోజున శ్రీలక్ష్మి భూలక్ష్మి శ్రీ భువనేశ్వర స్వామి బొడ్రాయి స్థాపన కార్యక్రమం చేపట్టనున్నారు. మూడు రోజులపాటు జరిగే ప్రతిష్ఠాపన కార్యక్రమానికి గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతిష్ఠాపన కార్యక్రమం సందర్భంగా గ్రామస్తులకు సంబంధించిన బంధువుల రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

# ముదిరిన 'వర్గ' పోరు
## - 30 ఏళ్ల నిబద్ధతపై 3 నెలల వలస నేతల పెత్తనమా?

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే02 (ప్రజాకలం) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి జ్వాలలు భగ్గుమన్నాయి. పట్టణ, నియోజకవర్గ నాయకత్వాల తీరుపై సీనియర్లు, వలస నేతల మధ్య సాగుతున్న ఆధిపత్య పోరు ఇప్పుడు బహిరంగ రచ్చకు దారితీసింది. ముఖ్యంగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ పైలారపు లింబాద్రి వర్గం, పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం రాజీనామా చేయాలని డిమాండ్ చేయడంతో పార్టీలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. ఈ పరిణామాలపై యువజన కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. వలస వచ్చిన నేతలే పార్టీ ప్రతిష్టను దిగజారుస్తున్నారని మండిపడుతున్నారు. యూత్ కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమిడి శివ ఈ వివాదంపై నిప్పులు చెరిగారు. "పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా 30 ఏళ్లుగా జెండా మోసిన చరిత్ర జెట్టి లింగంది. కానీ, కేవలం మూడు నెలల క్రితం పార్టీలోకి వచ్చి పదవులు అనుభవిస్తున్న వారు ఆయన రాజీనామా కోరడం హాస్యాస్పదం" అని ధ్వజమెత్తారు. కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మూడవ స్థానానికి పడిపోవడానికి నాయకత్వ వైఫల్యమే కారణమని శివ విమర్శించారు. ఇటీవల జరిగిన కో-ఆప్షన్ ఎన్నికల్లో సొంత పార్టీ అభ్యర్థిని కాదని ప్రతిపక్షానికి కొమ్ముకాయడం వెనుక ఉన్న 'అంతర్గత ఒప్పందాల'ను ఆయన ఎండగట్టారు.



కష్టకాలంలో కేసులు ఎదుర్కొంటూ పార్టీని కాపాడిన సీనియర్లను విమర్శించే హక్కు ఎన్నికల ముందు బి-ఫామ్ కోసం వచ్చిన వారికి ఎక్కడుందని ఆయన నిలదీశారు. ప్రస్తుత నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు మున్సిపల్ చైర్మన్ వర్గం జువ్వాడి నర్సింగరావు నాయకత్వాన్ని సమర్థిస్తుండగా, మరోవైపు సీనియర్లు తమ ఆత్మగౌరవం కోసం పోరాటం సాగిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు వెంటనే జోక్యం చేసుకుని ఈ 'వర్గ' సెగలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని స్థానిక శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ సమావేశంలో సోమిడి రంజిత్, కమ్మం నాగరాజు, సంకేత్, బానోత్ దేవరాజ్ నాయక్, యంఏ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణ
# నియోజకవర్గ స్థాయి సమావేశం
### ప్రజాపాలన వేగం - సంక్షేమ పథకాల విస్తరణ
### 99 రోజుల ప్రగతి ప్రణాళిక సమావేశంలో ఎమ్మెల్యే వెల్లడి

మే 2 ప్రజాకలం ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట)

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా కార్యాచరణ జరుగుతోందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు తెలిపారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామంలోని కళ్యాణ లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేపట్టారు. వేలాది మహిళలకు చీరలు అందజేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు. మొదటగా నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో అమలు అవుతున్న పది ప్రధాన పథకాలపై సమగ్ర వివరాలు వెల్లడించారు. నాలుగు మండలాల్లో కలిపి 2,795 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతోందని, రూ.139.9 కోట్లతో ఈ పనులు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతుండగా, రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్‌తో పాటు చేయూత పెన్షన్ కింద నెలకు దాదాపు రూ.6 కోట్లను 24,514 మందికి చెల్లిస్తున్నామని వివరించారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ.169 కోట్ల రుణాలు



అందించగా, వడ్డీ లేని రుణాల మాఫీ ద్వారా వేలాది మంది లబ్ధి పొందారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో 49,889 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు కుటుంబాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇదే సందర్భంలో ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టనున్న ఐదు పథకాలపై కూడా అవగాహన కల్పించారు. అంగన్వాడి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహార పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, దివ్యాంగులకు వెహికల్ (త్రీవీలర్స్)/ల్యాప్‌టాప్‌లు, రైతులకు పంట మార్పిడి ప్రోత్సాహకాలు వంటి పథకాలు త్వరలో అమలులోకి రానున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, "ప్రతి కుటుంబం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ప్రతి పథకం నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యం" అని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పథకాల ప్రయోజనాలు అర్హులకు చేరేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో, హౌసింగ్ పీడీ రాంరెడ్డి, ఆర్డీవో సుమ,ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ విజయ్ సాగర్, సిడిపిఓ కల్పన డెబోరా, ఏసీపీ అంబటి నరసయ్య, ఏవో విజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సారంగపాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# టీకాలు - ఆరోగ్యానికి కవచం
### ప్రజల్లో అవగాహన అత్యవసరం -పిల్లల నుంచి మహిళల వరకూ ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెట్టాలి-జిల్లా వైద్యశాఖ సూచనలు



మే 2 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)

నర్సంపేట: ప్రజలు ఆరోగ్య సేవలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆదేశాల మేరకు జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ భానుజీపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ నర్సంపేట-2లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇమ్యూనైజేషన్ టీకాలు తీసుకోవడం ద్వారా క్షయ, పోలియో, మీజిల్స్, రూబెల్లా, ధనుర్వాతం, న్యుమోనియా వంటి అనేక అంటువ్యాధులను నివారించవచ్చని తెలిపారు. పుట్టిన శిశువు నుంచి 16 సంవత్సరాల వయస్సు వరకు ప్రభుత్వ టీకాల పట్టిక ప్రకారం ప్రతి టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎండాకాలంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో నీళ్ల విరేచనాలు, వాంతులు, జ్వరాలు అధికంగా వ్యాపించే అవకాశమున్నందున, పరిశుభ్రమైన ఆహారం, తాగునీరు తీసుకోవడం ద్వారా వాటిని నివారించవచ్చని తెలిపారు. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వసంత మాట్లాడుతూ వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలని, ఉదయం 10 గంటల తర్వాత సాయంత్రం 4 గంటల మధ్య ఎండలో బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తలకు రుమాలు, టోపీ, గొడుగు వంటివి ఉపయోగించాలని చెప్పారు. మహిళల కోసం ప్రతి మంగళవారం నిర్వహించే 'ఆరోగ్య మహిళ క్లినిక్' సేవలను వినియోగించుకోవాలని, రక్తహీనత నివారణకు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సంక్రమిత, అసంక్రమిత వ్యాధులపై పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు అరుణ, శ్రీవాణి, ఆశ కార్యకర్తలు కోమల, రామ, శ్రీలత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించండి ఇకనైనా విద్య హక్కు చట్టాన్ని అమలు చేయండి
### - అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సుంచు మల్లేశం

ధర్మారం, మే 02 : ( ప్రజా కలం ప్రతినిధి ) ఇటీవల భారత సుప్రీంకోర్టు విద్య హక్కుచట్టం (ఆర్ టీఈ యాక్ట్. 2009) అత్యంత కీలకమైన మరియు చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించిందని ఇకనైనా ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల కేటాయింపును కఠినంగా అమలు చేయాలని దీనిని ఒక జాతీయ మిషన్ గా భావించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు



గ్రహీత సుంచు మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. 2009 విద్యాహక్కు చట్టం ద్వారా పేద విద్యార్థులకు ప్రతి ప్రైవేటు పాఠశాలలో నూటికి 25% సీట్లను కేటాయించాలనే నిబంధనలు ప్రైవేటు పాఠశాలలు అమలు చేయకపోవడం దారుణం ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఈ చట్టం కింద ఎంపిక చేసి పంపిన విద్యార్థులకు ప్రవేశం కల్పించడా నికి ప్రైవేటు పాఠశాలలు నిరాక రిస్తున్నారని ఇట్టి విషయం లో అనేకసార్లు ఎంతటి తో మాట్లాడి దరఖాస్తు ఇస్తే కూడా తీసుకోలేని దౌర్భాగ్యమైన పరిస్థితి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఆటో డ్రైవర్ లేదా వ్యాపారి బిడ్డ, ధనవంతుల బిడ్డల తో కలిసి పాఠశాలలో ఒకే బెంచి పై కూర్చోవడం సహజమైన నిర్మాణాత్మకమైన ప్రక్రియ గా మారాలని ఇది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు ఆర్టికల్ 21ఏ, 39 (ఎఫ్ ) కింద దేశం చిన్నారులకు ఇచ్చిన హక్కు అని కోర్టు పేర్కొనడం జరిగిందని మల్లేశం తెలిపారు. ఇప్పటికైనా ప్రైవేటు పాఠశాలలు సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి ప్రతి ప్రైవేటు పాఠశాలలో నూటికి 25% పేద విద్యార్థులకు ఉచిత విద్యా అందించేందుకు ముందుకు రావాలని మల్లేశం కోరారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలల పై జూన్ నెల లో నిరాహార దీక్షకు దిగనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## చైర్మన్ సారంగపాణికి ప్రముఖుల జన్మదిన శుభాకాంక్షలు
### - వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు
### - అభివృద్ధి పట్ల కృషిని కొనియాడిన మున్సిపల్ అధికారులు



మే 2 ప్రజాకలం ప్రతినిధి: ( వరంగల్/ వర్ధన్నపేట) వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి 57వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చైర్మన్‌కు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ప్రార్థనలు చేశారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు కలిసి చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సూపరింటెంట్ నరసింహస్వామి ఆర్‌ఓ, భరత్ కుమార్,అధికారులు మాట్లాడుతూ, చైర్మన్ నాయకత్వంలో మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. చైర్మన్ సారంగపాణి స్పందిస్తూ, అందరి ఆశీర్వాదాలు, సహకారంతో ప్రజలకు మరింత సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి పూజలకు కొత్తపెల్లి గ్రామం సిద్ధం
### - మహిళల మంగళహారతులతోపూజలు నిర్వహించాలి
### - 0పోచమ్మ ఆలయ కమిటీ పిలుపు

మే 02 ప్రజాకలం ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట)

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో గ్రామ దేవతగా కొలువై ఉన్న పోచమ్మ తల్లి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 4వ తేదీ (ఆదివారం)న నిర్వహించనున్న ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామ ప్రజలంతా భక్తి శ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి ఉద్వాసన, పూర్ణకుంభం, పునర్వేదం, ఆహుతి హోమం వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడనున్నాయి. ఈ పూజలు గ్రామ శాంతి, ఐశ్వర్యం, ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. పూజా కార్యక్రమాల నేపథ్యంలో గ్రామ ప్రజలందరూ ఆ రోజు మాంసాహారానికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు కొబ్బరికాయలు తీసుకుని మంగళహారతులతో అమ్మవారిని పూజించాలని కోరారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "పోచమ్మ తల్లి కృపతో గ్రామంలో శాంతి, సౌఖ్యం నెలకొంటాయి. అందరూ కలిసి భక్తి భావంతో పాల్గొంటే పూజలకు మరింత విశిష్టత చేకూరుతుంది" అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సాంప్రదాయ దుస్తుల్లో, కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని సూచిస్తూ, ఈ పూజా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కమిటీ మరోసారి పిలుపునిచ్చింది.



## రోళ్లకల్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ఏర్పాటు

**- పంట మార్పిడి పద్ధతి ద్వారా నేలసారాన్ని పెంచి, అధిక దిగుబడి పొందవచ్చు**

**- మండల వ్యవసాయ అధికారి టీవీఆర్ ప్రశాంత్**



( వరంగల్/ పర్వతగిరి) మే 02, ప్రజాకలం ప్రతినిధి. శనివారం పర్వతగిరి మండలం, రోళ్ళకల్ గ్రామపంచాయతీ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్. ఆర్ విశ్వతేజ, డాక్టర్ బి. సౌందర్య, ఎం. విజయ నిర్మల, ఆత్మ, పిడి పాల్గొని రైతులకు రానున్న వానకాలం పండించవలసిన పంటలు, నూతన రకాలు, నూతన పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు పంట వ్యర్థాలను కాలపెట్ట వద్దని, ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి, సేంద్రియ పద్ధతుల్లో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని ఉండాలని తెలిపారు. నూతన పద్ధతులపై రైతుల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి టి.వి.ఆర్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, కల్లాల పై ఉన్న ధాన్యాన్ని కొనుగోలుకు ఐ.కె.పి. ద్వారా అన్ని ఏర్పాట్లు జరిగాయని, రైతులకు వచ్చే కాలానికి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లౌడియా దేవి, ఏఈఓ సుమంత్, పంచాయతీ సెక్రెటరీ బి. సులత, ప్రజ్వల్ ఎఫ్ పి సి ప్రతినిధులు, అభ్యుదయ రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే

# "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం

నిర్మల్ ,మే 02(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్ వేదికగా "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు.

ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ గీతాలాపనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, విద్య, వైద్యం, అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించమని అన్నారు. వచ్చేవారం రైతు వారోత్సవాలు, తదితర కార్యక్రమాలు ప్రణాళిక అనుగుణంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ జీవిత బీమా, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్, తదితర మరిన్ని నూతన పథకాల అమలుకు శ్రీకారం చుట్టబోతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో, డివిజన్ స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తుల పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉంటుందని చెప్పారు. ఇటీవల వెల్లడైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు.

**ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వం ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమాన్ని అమలుపరుస్తుందని వివరించారు. ప్రభుత్వము అమలు పరుస్తున్న పథకాల వల్ల ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గానికి 6 వేల 155 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. 53 వేల కుటుంబాలకు 200 యూనిట్ల సబ్సిడీ విద్యుత్ అందుతుందని వివరించారు. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర



ఎన్నో పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు మొదలుకొని యూనివర్సిటీల వరకు విద్యాభివృద్ధికి చొరవ చూపుతోందని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారుల తోడ్పాటు అవసరం అన్నారు. ఇటీవలి వివిధ ప్రమాదాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన పలువురు విద్యార్థులను ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు అభినందించారు. శాలువాలతో సన్మానించారు. మహిళా సంఘాలకు మంజూరైన పలు చెక్కులను పంపిణీ చేశారు. దివ్యాంగులకు మంజూరైన 95 వేల రూపాయల విలువగల స్కూటీలు, ల్యాప్ టాప్ లు పూర్తి సబ్సిడీతో అందించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పడిగెల భూషణ్, లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో నిర్మల్ పట్టణంలో ఘనంగా నియోజకవర్గ స్థాయి సమావేశం




నిర్మల్ మే02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

పట్టణంలోని దివ్య గార్డెన్స్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కొరకు ఎన్నో పథకాలు అమలుపరుస్తుందని అన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు తదితర అన్ని అంశాల్లో పేదల ఉన్నతికి పాటుపడుతుందని చెప్పారు. త్వరలోనే మరిన్ని కొత్త పథకాలు ప్రారంభిస్తుందన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే వారం నుంచి రైతు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారని అన్నారు. ముమ్మందు ఇదే ఉత్సాహంతో అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. మహిళా సంఘాలకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ప్రధాని ఆశీర్వాదం తో నియోజకవర్గం అభివృద్ధి

**రెండు సంవత్సరాల్లో కోట్లాది రూపాయల నిధులు - గత పది సంవత్సరాలు పాలన గాడి తప్పింది**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్**

నిర్మల్, మే 02(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆశీస్సులతో రెండు సంవత్సరాల్లో నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శనివారం భైంసాలోని సురలోక గార్డెన్స్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం లో పాల్గొని అయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలం లో నియోజకవర్గం అభివృద్ధి లో కుంటుపడిందని పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో హామ్ పథకం లో 142 కిలోమీటర్లు రోడు, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో 60 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావడం జరిగిందని త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి అయి పనులు ప్రారంభం అవుతాయన్నారు. 50 కోట్ల రూపాయల సెంట్రల్ రిజర్వ్ ఫండ్ కింద మాలేగాం టూ నిగ్వ, ముధోల్ టూ పంచగుడి కి డబుల్ లైన్ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. నా హయం లో బాసర ఆలయ అభివృద్ధి కి 375 కోట్లు. ఇంటిగ్రెటెడ్ పాఠశాల కు 225 కోట్లు, పబ్లిక్ స్కూల్ 30 కోట్లు. అదే భైంసా లో కేంద్ర ప్రభుత్వ నిధులు 80 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. సిరాల ప్రాజెక్ట్, లిఫ్ట్ ఇరిగేషన్ కు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ప్రతి శాఖ లో అభివృద్ధి కి నిధులు తెచ్చుకోవడం జరిగిందని చెప్పారు.. గతం కంటే ప్రస్తుతం అదనంగా 15 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం అభివృద్ధి కి నిధులు వస్తున్నాయంటే అది నా చొరవ తో నే నని కోట్లాది రూపాయలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి కి ప్రధానికి ఎమ్మెల్యే గా నాకు దక్కడం



ఆనందంగా ఉందన్నారు.. అదే విధంగా నియోజకవర్గం లో రాష్టంలోనే ఎక్కడ లేని విధంగా ముధోల్ నియోజకవర్గం లో 80 వేల ఎకరాల్లో మొక్క జొన్న పంట వేయడం జరిగిందని రైతులకు ఇబ్బందులు అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని అన్నారు. గంజాయి వల్ల యువత చిన్నారులు బలి అవుతున్నారని గంజాయి నివారించే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు అధికారులు ట్రాఫిక్ నిబంధనలను పకడ్ బందిగా గా అమలు చేయాలన్నారు. అధికారులు ప్రతినిత్యం బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల్లో ఉండాలన్నారు. అంతకు ముందు అధికారులు శాఖల వారీగా తమ ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. సబ్ కలెక్టర్ సాంకేత్ కుమార్ సభకు అధ్యక్షత వహించి, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ మహిళా సంఘాలకు 9 కోట్ల రూపాయల రుణాలను చెక్కు రూపంలో అందించారు. శాఖల వారిగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి,మార్కెట్ కమిటి చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ తో పాటు, సర్పంచులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మే 7న ఇసుక వేలం

**ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలి**

తానూర్, మే 02(ప్రజా కలం): అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడిన లారీ లోని సుమారు 35 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఈ నెల 7న ఉదయం 11 గంటలకు తానూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం వేయనున్నట్లు తహసీల్దార్ మహేంధర్ నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు, వేలంలో పాల్గొనేవారు మే 5న సాయంత్రం 5 గంటలలోపు తహసీల్దార్ కార్యాలయంలో రూ,10,000 దరవత్తు సొమ్ము చెల్లించి రశీదు పొందాలి,ఏ కారణం చేతనైనా వేలం రద్దు చేసే అధికారం తహసీల్దార్‌కు ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు..

## మే 4న ప్రజావాణి కార్యక్రమం రద్దు

**మెగా జాబ్ మేళా నిర్వహణ సందర్భంగా ప్రజావాణి నిర్వహించుట లేదు**

ఖమ్మం, మే02(ప్రజా కలం న్యూస్ )

జిల్లా కేంద్రంలో మే 4న నిర్వహించు మెగా జాబ్ మేళా సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బానోత్ సుధీర్ కుటుంబానికి కందాళ భరోసా

**- మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం**

పాలేరు మే 02(ప్రజా కలం న్యూస్ )

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, సూచన మేరకు, గోర్లిపాడు తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బానోత్ సుధీర్, తండ్రి "జానికిరామ్ "దశ-దిన కర్మ సందర్భంగా ఆయన కుటుంబానికి 30వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల అధ్యక్షులు వేముల వీరయ్య, ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి కీ ఆపదలో అండగా ఉన్నందుకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే, భవిష్యత్తులో ఎలాంటి ఆర్థిక ఇబ్బంది ఉన్నా తమకు తెలియజేయవచ్చని మండల పార్టీ నాయకులు పేర్కొన్నారు"

ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, మాజీ సర్పంచ్ బానోత్ కిషన్ నాయక్, సోషల్ మీడియా అధ్యక్షుడు వద్యా బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు తేజావత్ శ్రీను , వద్యా సైదులు నాయక్, బానోత్ జీవన్ నాయక్, బానోత్ చోటి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## 10వ తరగతిలో 564మార్కులతో మెరసిన విద్యార్థిని



ప్రజాకలం ప్రతినిధి మణుగూరు, మే 02:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం పైలట్ కాలనీ కి చెందిన ఎక్సలెంట్ హై స్కూల్ విద్యార్థినీ జక్కుల హన్విష 10తరగతి పరీక్షలో అత్యుత్తమ కనబరిచింది. ఆమె మొత్తం 600మార్కులకు గాను 564మార్కులు సాధించి తన ప్రతిభను చాటింది. హన్విష సాధించిన ఈ విజయంతో మండలం చుట్టూ ప్రక్కల వాతావరణం నెలకొంది. ఈ సందర్బంగా గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు మరియు కుటుంబ సభ్యులు ఆమెను హృదయ పూర్వకంగా అభినంది, స్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ప్రతిభవంతులైన విద్యార్థులు మరేందరికో ఆదర్శంగా నిలుస్తారని పలువురు అభిప్రాయపడ్డారు.

## రసాయనాలు తగ్గించండి-ప్రకృతిని కాపాడండి:

**- జౌల.కే రైతు వేదికలో శాస్త్రవేత్తల సూచనలు**

తానూర్, మే 02(ప్రజా కలం): మండలంలోని జౌల(కే) రైతు వేదికలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం జరిగింది, ప్రొఫెసర్ విజయ కుమారి మాట్లాడుతూ రసాయనాలు తగ్గించి, సేంద్రీయ పద్ధతులతో లాభసాటి పంటలు పండించాలని కోరారు, ప్రొఫెసర్ సుమాలిని సోయా, పత్తి, కంది పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఈరేష్, శ్యాంక బాయి, అధికారులు నరేష్, యోగేష్ మరియు రైతులు పాల్గొన్నారు.




## 10 వ తరగతి ఫలితాల కంటే పిల్లల ప్రాణాలు విలువైనవి

**ఉత్తమ విద్యా సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు**

పాలేరు మే 02(ప్రజా కలం న్యూస్

పదవ తరగతి పరీక్షా ఫలితాలు వచ్చాయి. చాలా ఇళ్లలో ఆశలు, ఆందోళనలు, ఉత్కంఠ కలిసి కనిపిస్తున్నాయి. కొందరు మంచి మార్కుల కోసం ఎదురు చూస్తుంటే, మరికొందరు "ఏమవుతుందో?" అనే భయంతో ఉన్నారు. కానీ ఈ సమయంలో ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటే - "ఫలితాలు జీవితాన్ని నిర్ణయించవు, అవి కేవలం ఒక దశను మాత్రమే సూచిస్తాయి."ఈరోజుల్లో పోటీ ప్రపంచం వేగంగా మారుతోంది. మార్కులు, ర్యాంకులు, సీట్లు, ఉద్యోగాలు అనే పేరుతో పిల్లలపై అధిక ఒత్తిడి పెరుగుతోంది. కొందరు తల్లిదండ్రులు తమ ఆశలను పిల్లలపై మోపుతున్నారు. "పక్కింటి పిల్లాడి కి అన్ని మార్కులు వచ్చాయి", "నీకెందుకు రాలేదు?" అనే పోలికలు పిల్లల మనసును గాయపరుస్తాయి. పెద్దలు తప్పక తెలుసుకోవల్సింది ఏంటంటే పిల్లలు మన నుండి ప్రేమ, ప్రోత్సాహం కోరుకుంటారు గానీ పోలికలు మాత్రం కాదు.ఒక పరీక్షలో తక్కువ మార్కులు రావచ్చు. ఫెయిల్ కావచ్చు కూడా. కానీ అది ఓటమి కాదు. మళ్లీ ప్రయత్నించే అవకాశం మాత్రమే. ఈ ప్రపంచంలో గొప్ప స్థానాలు చేరిన ఎంతో మంది ఒకప్పుడు అపజయాలు చవిచూసిన వారే. ఉదాహరణకు థామస్ ఎడిసన్ చిన్ననాట చదువులో ఇబ్బందులు ఎదుర్కొన్నారు, తర్వాత ఈ ప్రపంచానికి వెలుగు ను అందించే ఆవిష్కర్త అయ్యారు. ఆల్బర్ట్ ఐన్ స్టీన్ బాల్యంలో సాధారణ విద్యార్థిగా భావించబడ్డారు, తర్వాత మహా శాస్త్రవేత్తగా నిలిచారు. ఏ.



పి. జె. అబ్దుల్ కలాం, పేదరికం, ఎన్నో కష్టాలు ఎదుర్కొని గొప్ప శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా ఎదిగారు. అమితాబ్బచ్చన్ ఎన్నో తిరస్కారాలు అవమానాలు తర్వాతే సినీ జగత్తులో మహానటుడయ్యారు.ఒక ఫలితం వల్ల భవిష్యత్తు చీకటి కాదు.విద్యార్థులకు ఒక మాట:మీ విలువ మార్కులతో కొలవబడదు. మీలో ప్రతిభ ఉంది, సామర్థ్యం ఉంది, కొత్తగా మొదలుపెట్టే శక్తి ఉంది. ఏ ఫలితం వచ్చినా ధైర్యంగా స్వీకరించండి. కష్టసమయంలో ఒంటరిగా ఉండకండి. తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో, స్నేహితులతో మాట్లాడండి. సహాయం కోరడం బలహీనత కాదు.

తల్లిదండ్రులకు ఒక వినతి:రేపటి రోజు మీ పిల్లలకు న్యాయనిర్ణేతలుగా కాకుండా వారికి అండగా నిలవండి. ఫలితం చూసి మందలించడం, అవమానించడం, ఇతరులతో పోల్చడం మానండి. వీలైతే ఆప్యాయత గా హత్తుకోవడం, "ఫలితం ఏదైనా మీకు తోడుగా ఉన్నాం" అనే మాట పిల్లల జీవితాన్ని కాపాడగలదు.ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదు. ఒక్క క్షణిక నిరాశ వల్ల శాశ్వత నష్టం జరుగుతుంది. ప్రతి సమస్యకు మార్గం ఉంటుంది. ప్రతి అపజయానికి మరో అవకాశం ఉంటుంది. ప్రతి విద్యార్థి జీవితం అమూల్యం.మార్కులు కాదు, మనుషులు ముఖ్యం.ర్యాంకులు కాదు, పిల్లల ఆనందం ముఖ్యం.ఫలితాలు కాదు, ప్రాణాలు ముఖ్యం.నేటి ఫలితాల రోజును ఆందోళన రోజు గా కాకుండా, ఆత్మస్థైర్యం అందించే రోజుగా మార్చుకుందాం. పిల్లలకు ప్రేమను, నమ్మకాన్ని, తోడ్పాటును అందిద్దాం.

# మోడీ కోసం మహానాడులో మార్పులు



శ్రీకాకుళం : తెలుగుదేశం పార్టీ పండుగకు సమీపిస్తోంది సమయం. మహానాడు నిర్వహణకు సంబంధించి స్వల్ప మార్పు చేసింది టిడిపి నాయకత్వం. ప్రతి సంవత్సరం ఎన్టీఆర్ జయంతి నాడు పార్టీ మహానాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఉత్తరాంధ్రలో నిర్వహించాలని పార్టీ నాయకత్వం భావించింది. శ్రీకాకుళం జిల్లాలో నిర్వహిస్తామని పార్టీ నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చి ఏర్పాట్లు కూడా ప్రారంభించింది. స్థల పరిశీలన కూడా చేసింది. కానీ ఇప్పుడు మార్పు అనివార్యం అని తెలుస్తోంది. జూన్లో ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరాంధ్ర పర్యటన ఉంది. అంతకు కొద్ది రోజుల ముందే మహానాడు నిర్వహించడంతో.. ప్రధాని పర్యటనకు అంత హైప్ రాదని భావించింది టిడిపి హై కమాండ్. అందుకే మహానాడు ను వేరే ప్రాంతంలో నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చి ఏర్పాట్లు ప్రారంభించింది. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం ఒక కొలిక్కి వచ్చింది. ట్రయల్ రన్ కూడా పూర్తయింది. ఎయిర్పోర్టును జూన్ లోకాని జూలైలో కానీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సభ దృష్ట్యా.. మహానాడు నిర్వహణ అంత శ్రేయస్కరం కాదు అని టిడిపి హై కమాండ్ భావించింది. అందుకే మహానాడు ను శ్రీకాకుళం నుంచి నెల్లూరుకు షిఫ్ట్ చేసింది. అందుకు సంబంధించిన ఏర్పాట్లలో టిడిపి నాయకత్వం నిమగ్నం అయ్యింది. ఒకే ప్రాంతంలో రెండు భారీ కార్యక్రమాల నిర్వహణ అనేది సమంజసం కాదు అని భావించి శ్రీకాకుళం నుంచి మహానాడు ను.. నెల్లూరుకు తరలించింది. నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఎక్కువ. పార్టీ ఆవిర్భావం నుంచి జరిగిన మూడు ఎన్నికల్లో.. రెండుసార్లు ఆ జిల్లాలో గెలిచింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. మొన్నటి ఎన్నికల్లో మాత్రం కూటమి స్వీప్ చేసింది. అదే బలాన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగించాలి అంటే మహానాడు నిర్వహించి పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ధైర్యం నింపాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. నెల్లూరులో మహానాడు నిర్వహించడం ద్వారా దక్షిణ ఆంధ్రాలో క్యాడర్లో మరింత ఉత్సాహం నింపాలని చూస్తోంది నాయకత్వం. ఇప్పటికే దీనిపై పార్టీ నేతలకు ప్రాథమిక ఆదేశాలు వెళ్లాయి. నేతలు ఏర్పాట్లలో నిమగ్నమం అయ్యారు.

పవన్ తో బంధంపై వ్యూహం

ఇప్పటి రాజకీయంలో నాయకులకు కొదువ లేదు. ఉండాల్సింది పార్టీ ముద్ర. రాజకీయ పార్టీ అండదండలు లేనిది ఎవరు నాయకుడిగా మనలేరు. గతంలో ప్రతి ఎన్నికల్లోను ఇండిపెండెంట్ ల హవా ఉండేది కానీ. ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితికి తావు లేదు. కచ్చితంగా నాయకులకు ఏదో ఒక పార్టీ అండ ఉండాల్సిందే. ఆ పార్టీ టిక్కెట్ పై పోటీ చేయాల్సిందే. అది తప్పని చర్య కూడా. అందుకే రాజకీయ పార్టీలు అన్నాక నేతలు చాలా జాగ్రత్తగా ఉంటారు. అధినేతల విషయంలో గౌరవభావంతో మెలుగుతుంటారు. కానీ ఏపీలో కూటమి విషయంలో వారి వైఖరి మారుతోంది. జనసేనతో కలిసి వెళ్లడం తెలుగుదేశం పార్టీ సీనియర్లకు ఇష్టం లేదు. టిడిపితో వెళ్లడం జనసేన నేతలకు నచ్చడం లేదు. ఎప్పటికప్పుడు ఏదో రకమైన ఇబ్బందులు తెచ్చి పెడుతూనే ఉన్నారు. కానీ అధినేతలు మాత్రం సర్దుకుపోవాలని సూచిస్తున్నారు. అయితే ఇప్పటివరకు బాహటంగా దీనిని చెప్పుకొచ్చారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన సైనికులకు. ఇప్పుడు చంద్రబాబు సైతం సర్దుకు పోవాల్సిందేనని తేల్చి చెప్పారు టిడిపి శ్రేణులకు. మరో 15 సంవత్సరాల పాటు కూటమి కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతూ వచ్చారు. సొంత పార్టీ శ్రేణులకు సర్దుబాటు చేసుకోవాలని సూచిస్తూ వచ్చారు. ఇప్పుడే కాదు పవన్ కళ్యాణ్ మొన్నటి ఎన్నికలకు ముందు కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేశారు. ఎట్టి పరిస్థితుల్లో టిడిపి తో సర్దుబాటు ధోరణితో ముందుకు వెళితేనే జనసేనకు భవిష్యత్తు ఉంటుందని ఒక విధంగా చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే మాట చెప్పారు. జనసేనకు శతశాతం విజయం దక్కింది. అయినా సరే పవన్ వైఖరిలో మార్పు రాలేదు. ఇప్పటికీ జన సైనికులకు సర్దుబాటు చేసుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. ఎన్నికలకు ముందు తర్వాత పొత్తు ఇష్టం లేని నేతలు బయటకు వెళ్ళిపోవచ్చు అని కూడా చెప్పారు పవన్. టిడిపి కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు చంద్రబాబు. ఎవరికి ఇష్టం ఉన్నా లేకున్నా జనసేనతో కలిసి నడుస్తామని తేల్చి చెప్పారు. సర్దుకు పోవాల్సిందేనని టిడిపి సీనియర్లకు స్పష్టతనిచ్చారు. ఎవరి పేరు చెప్పకుండా ఫ్లెక్సీ ల పేరుతో.. ప్రోటోకాల్ పేరుతో ఇబ్బందులు పెడితే కుదరని పనిగా తేల్చేశారు. పవన్ కళ్యాణ్ తో లాంగ్ జర్నీ ఉంటుందని సీనియర్లకు నేరుగా చెప్పారు చంద్రబాబు. దీంతో ఇష్టం ఉన్నవారు ఉండండి.. లేనివారు వెళ్లిపోండి అన్నట్టు మాట్లాడారు. పవన్ కళ్యాణ్ తో తన బంధం గురించి ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. తనతో పాటు పవన్ కళ్యాణ్ కు గౌరవం ఇవ్వాల్సిందేనని తేల్చేశారు. ప్రస్తుతం చంద్రబాబు కామెంట్స్ పై తెలుగుదేశం పార్టీలో బలమైన చర్చ నడుస్తోంది.

# రైల్వే ఆస్పత్రికి దిక్కేది?

విజయవాడ :రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ప్రాణాలకు రక్షణగా నిలవాల్సిన విజయవాడ రైల్వే డివిజనల్ ఆస్పత్రి ఇప్పుడు సమస్యల నిలయంగా మారింది. దక్షిణ మధ్య రైల్వేలో కీలకమైన ఈ ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు కరువవ్వడంతో రోగులు, వృద్ధులు నరకయాతన అనుభవిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరడంతో రైల్వే కుటుంబాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు ఎంత దారుణంగా ఉన్నాయంటే.. ఆపరేషన్ ముగిసిన తర్వాత రోగులను వార్డులకు తరలించ డానికి కనీసం వీల్ చైర్లు, స్ట్రెచర్లు కూడా అందుబాటులో లేవు అనే ఆరోపణలు వినపడుతున్నాయి. ఆపరేషన్ థియేటర్ నుంచి నడుచుకుంటూనే వార్డులకు వెళ్లాలని నర్సింగ్ సిబ్బంది రోగులకు సూచిస్తుండటం కలకలం రేపుతోంది. ముఖ్యంగా వృద్ధులు, శస్త్రచికిత్స చేయించుకున్న రోగులు నడవలేక నరకం చూస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల పట్ల ఇంతటి అమానవీయంగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం వేసవి ఎండలుమండిపోతున్న తరుణంలో ఆస్పత్రిలో కనీస తాగునీటి సౌకర్యం కూడా లేదు. ఆస్పత్రి ఆవరణలో ఉన్న వాటర్ కూలర్లు చాలా కాలంగా మరమ్మతులకు గురై పని చేయడం లేదు. ఉక్కపోత, ఎండ వేడితో రోగులు అల్లాడుతుంటే.. కనీసం తాగడానికి చల్లని నీరు కూడా అందించలేకపోవడం అధికారుల అసమర్థతకు అద్దం పడుతోంది. వార్డుల్లో కనీస గాలి కూడా ఆడక రోగుల పరిస్థితి దారుణంగా తయారైంది. రైల్వే ఉద్యోగులు తమ వేతనం నుంచి నిరంతరం మెడికల్ ఫీజులు చెల్లిస్తున్నా, వారికి అందాల్సిన వైద్య సేవల్లో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంలో రైల్వే ఉన్నతాధికారులు ఘోరంగా విఫలమయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి. డివిజనల్ ఆస్పత్రిలో నెలకొన్న ఈ అధ్వాన్న పరిస్థితులపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన సౌకర్యాలు కల్పించాలని రైల్వే ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# జనసేనలో నెంబర్-2 నేతకు ప్రోటోకాల్ ఇష్యూసా?

విజయనగరం : వచ్చే ఎన్నికల్లో ఏదో ఒక అసెంబ్లీ సీటు నుంచి ఎమ్మెల్యేగా కంటెస్ట్ చేయాలనుకుంటున్న ఎమ్మెల్సీ నాగబాబు..శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో కాపులు ఉండటమే అందుకు కారణమన్న చర్చ ఉంది. అయితే ఎచ్చెర్లలో వరుసగా పర్యటనలు చేస్తూ..ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్న నాగబాబుకు అనుకోని చిక్కులు వచ్చి పడుతున్నాయట. కూటమిలోని మిగతా పార్టీల నుంచి హార్ట్ ఫుల్‌గా మద్దతు లభించట్లేదట. అటు అధికార యంత్రాంగం కూడా ఆయన విషయంలో ప్రోటోకాల్ పాటించట్లేదట. అధికారిక కార్యక్రమాలకు నాగబాబుకు ఇన్విటేషన్ పంపకపోవడంపై జనసేన క్యాడర్ రగిలిపోతోందట. అధికారిక కార్యక్రమాలకు తనను ఆహ్వానించకపోవడంపై కూడా నాగబాబు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారట. ముఖ్యంగా అరసవల్లి రథసప్తమి వేడుకలకు, సూర్యనారాయణ స్వామివారి కళ్యాణ మహోత్సవాలు సమయంలో ఎమ్మెల్సీగా ఉన్న తనకు కనీసం ఆహ్వానం పంపకపోవడం, ప్రోటోకాల్ పాటించకపోవడంతో విస్తుపోయారట నాగబాబు. ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని ఎంచుకున్న నాగబాబును అధికార యంత్రాంగం విస్మరించడం వెనుక మిత్రపక్షాల్లోని కీలక నేతల ఒత్తిడి ఉందనే ఆరోపణలు చేస్తున్నారు జనసేన నేతలు. ఎచ్చెర్ల నియోజకవర్గ అభివృద్ధి, అధికారిక కార్యక్రమాల్లో తనకు ప్రోటోకాల్ కల్పించకపోవడంపై నాగబాబు శాసన మండలి ఆఫీస్‌కు కంప్లైట్ చేశారట. శాసన మండలి సెక్రటరీ జనరల్ స్పందించి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాయడం హాట్ టాపిక్ అయింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనల్లో ప్రోటోకాల్ పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ప్రోటోకాల్ నిబంధనలు పాటించేలా..అధికారిక కార్యక్రమాలకు నాగబాబుకు ఆహ్వానం పలికేలా ఆదేశాలు అందాయట. అయితే జనసేన చీఫ్ సోదరుడు..పైగా సిట్టింగ్ ఎమ్మెల్సీ..జనసేనలో నెంబర్-2గా చెప్పబడుతున్న నాగబాబుకు ప్రోటోకాల్ ఇష్యూస్ రావడం ఏంటి.? ఆయన శాసనమండలి సెక్రటరీ జనరల్‌కు కంప్లైంట్ చేయాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందన్న దానిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. అయితే ఎచ్చెర్ల టీడీపీ సీనియర్ నేత మాజీ మంత్రి కళా వెంకట్రావు ఇలాకా. మొన్నటి ఎన్నికల్లో ఇక్కడ నుంచి పోటీ చేయాలని కళా అనుకుంటే టీడీపీ అధిష్టానం ఆయనను చీపురుపల్లికి పంపించింది. అయితే 2029లో తన కుమారుడు రామ్ మల్లిక్ నాయుడుకు ఎచ్చెర్ల సీటు కోరే ఆలోచనలో కళా వెంకట్రావు ఉన్నట్లు తెలుస్తోంది. విజయనగరం ఎంపీగా ఉన్న కలిశెట్టి అప్పలనాయుడు కూడా ఎచ్చెర్లకు చెందిన వారే. ఆయన కూడా 2029లో ఇక్కడ నుంచి పోటీకి ప్లాన్స్ చేసుకుంటున్నారు. ఇప్పుడు నాగబాబు పర్యటనలతో ఎచ్చెర్ల పాలిటిక్స్‌పై ఇంట్రెస్టింగ్ డిస్కషన్ నడుస్తోంది. అయితే ఉత్తరాంధ్ర జిల్లాల్లో పట్టు కోసం నాగబాబుని వచ్చే ఎన్నికల్లో ఇక్కడ నుంచి పోటీ చేయించే ఆలోచనలో జనసేన అధినేత పవన్ ఉన్నారని అంటున్నారు. ఈ క్రమంలో ఇప్పటినుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకునే పనిలో బిజీగా ఉన్న నాగబాబుకు..ప్రోటోకాల్ ఇష్యూస్,అధికార యంత్రాంగం తీరు అసంతృప్తి కలిగించాయట. రానున్న రోజుల్లో మరింత యాక్టివ్ అయి..వారంలో మూడు నాలుగు రోజులు ఎచ్చెర్లలోనే మకాం వేసేలా ప్లాన్ చేస్తున్నారట నాగబాబు.

# సీఆర్డీఏ ఆఫీసులో కలెక్టర్స్ కాన్ఫరెన్స్

విజయవాడ : రాష్ట్రంలో పాలనను మరింత వేగవంతం చేసేందుకు, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబుమరోసారి జిల్లా కలెక్టర్లతో ముఖాముఖి భేటీ కానున్నారు. మే 7, 8 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ భారీ సమావేశానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని 28 జిల్లాల కలెక్టర్లతో పాటు ఉన్నతాధికారులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొననున్నారు. సాధారణంగా కలెక్టర్ల సమావేశాలు సచివాలయంలో జరుగుతుంటాయి. అయితే, ఈసారి ప్రభుత్వం వేదికను మార్చే ఆలోచనలో ఉంది.

నూతనంగా నిర్మించిన సీఆర్డీఏ కార్యాలయాన్ని ఈ సమావేశానికి వేదికగా ఎంపిక చేసినట్లు సమాచారం. అక్కడ నిర్మించిన కాన్ఫరెన్స్ హాల్ అత్యంత విశాలంగా ఉండటంతో పాటు, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన డిజిటల్ స్క్రీన్స్, సౌండ్ సిస్టమ్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రజెంటేషన్లు ఇవ్వడానికి, జిల్లాల వారీగా డేటాను విశ్లేషించడానికి ఈ భవనం అనుకూలంగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు రోజుల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రధానంగా అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించనున్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు, జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, రోడ్ల మరమ్మతులు, రాజధాని ప్రాంతంలో జరుగుతున్న పనుల పురోగతిపై కలెక్టర్లకు దిశానిర్దేశం, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై ప్రజల నుంచి వస్తున్న స్పందన వంటి అంశాలపై చర్చిస్తారు. ఈ సమావేశ తేదీలకు సంబంధించి సాధారణ పరిపాలన శాఖ నుండి ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు ప్రాథమిక సమాచారం అందింది. దీనిపై అధికారిక జీఓ త్వరలోనే విడుదల కానుంది. దాదాపు ఎనిమిది నెలల తర్వాత జరుగుతున్న పూర్తిస్థాయి కలెక్టర్ల సమావేశం కావడంతో, పాలనలో వేగం పెంచేలా సీఎం చంద్రబాబు కఠిన ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# అందరికీ నాణ్యమైన విద్య, ఉచిత సమగ్ర వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## -మంత్రి దామోదర్ రాజ నరసింహ.



సంగారెడ్డి, ప్రతినిధి మే 02:( ప్రజా కలం):

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆందోల్ నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర వైద్య సేవలను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య సేవలు అందించే దిశగా ఆధునిక సదుపాయాలను విస్తరిస్తున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలందించేందుకు ట్రామా, ఎమర్జెన్సీ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించేలా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా గతంలో పావలా వడ్డీ పథకం, అనంతరం వడ్డీ లేని రుణాల పథకాలను అమలు చేసినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులు వంటి వనరులను మహిళలకు కేటాయిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం తోడ్పడుతున్నదన్నారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా ప్రతి పాఠశాల, కళాశాలలో ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం, మౌలిక వసతులను అందిస్తున్నామని తెలిపారు. అందోల్ ప్రాంతంలో త్వరలో ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

అందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

రూ. 200 కోట్ల వ్యయంతో సింగూర్ లైన్ పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. సింగూర్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని, పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా విద్య, వైద్య రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తున్నదని తెలిపారు. మహిళలు, విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ద్వారా రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్, మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింహపురిలో మహానాడు

నెల్లూరు : తెలుగుదేశం పార్టీ ప్రతి సంవత్సరం మే నెలలో నిర్వహించే మహానాడు వేదికపై పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ వార్షిక సభను ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించాలని భావించినప్పటికీ, తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో వేదికను నెల్లూరు జిల్లాకు మారుస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎన్టీఆర్ జయంతిపురస్కరించుకుని ఈ మెగా ఈవెంట్‌ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వేదిక మార్పుకు ప్రధానంగా ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన కనిపిస్తోంది.

# ఏపీకి కేంద్రం భారీగా నిధులు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరోసారి తీపికబురు చెప్పింది.. మరోసారి భారీగా నిధులు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రూ. 1,399 కోట్లు రిలీజ్ చేశారు. ఈ నిధుల్లో రూ. 1,123 కోట్లు 2025-26 ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపొనెంట్ బకాయిల కింద కేంద్రం ఇచ్చింది. మరో రూ. 69 కోట్లు 2026-27 ఆర్థిక సంవత్సరం పరిపాలన ఖర్చుల కింద.. రెండు రోజుల మరో రూ. 207 కోట్లను జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ విడుదల చేసింది. దీన్ దయాల్ అంత్యోదయ యోజన పథకం కింద 2026?27 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 207 కోట్ల నిధులు మంజూరు చేశారు. కేంద్రం విడుదల చేసిన నిధులకు ఏపీ ప్రభుత్వం వాటా 25 శాతం దాదాపు రూ. 374.38 కోట్లు కలిపి సుమారు రూ. 1500 కోట్ల మెటీరియల్ నిధులు అకౌంట్లలో జమ చేయనున్నారు. ఈ మొత్తం నిధులతో ఉపాధిహామీ పథకం మెటీరియల్, పరిపాలనా వ్యవహారాల బకాయిలు చెల్లించనున్నారు. ఈ నిధులతో ముందుగా పాత బకాయిలు చెల్లించడానికి ప్రాధాన్యం ఇస్తారు. కేంద్రం నిధులు విడుదల చేయడంపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. నరేగా కింద 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు రూ. 1192.16 కోట్ల నిధులు మంజూరు చేయడం ఆనందకరం. ఇందులో మెటీరియల్ కంపోనెంట్‌కు రూ. 1123.15 కోట్లు, అడ్మిన్ కంపోనెంట్‌కు రూ. 69.01 కోట్లు విడుదలయ్యాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కృతజ్ఞతలు. ఈ నిధులు గ్రామీణ ఉపాధి అవకాశాలను పెంచి, మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడతాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈ నిధులు ప్రతి గ్రామానికి చేరి, ఉపాధి, గౌరవం, అవకాశాలుగా మారుతున్నాయి' అంటూ కేంద్రమంత్రి పెమ్మసాని ట్వీట్ చేశారు.'వ్యవసాయానికి నీరు ప్రాణాధారం. చిఆఅ?ఖఓఋజ 2.0 పథకం కింద 2026?27 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు ?24.23 కోట్ల నిధులు విడుదల కావడం సంతోషకరం. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు. నీటి సంరక్షణను బలోపేతం చేసి, గ్రామీణ రైతుల జీవనోపాధిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# బెజవాడ వైసీపీకి నేతలు కావలెను..

విజయవాడ : ఉమ్మడి కృష్ణా జిల్లాలో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తల పనితీరు ఇప్పుడు పార్టీలోనే చర్చగా మారింది. మొత్తం 16 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా 2024 ఎన్నికల్లో ఒక్క చోట కూడా పార్టీ బోణీ కొట్టలేదు. కూటమి పార్టీలు వంద శాతం సీట్లు గెల్చుకోగా జిల్లాలో వైసీపీ జీరో అయింది. అయితే అంత ఘోరమైన ఓటమి నుంచి కూడా త్వరగా కోలుకున్న పార్టీ అధిష్టానం రెండేళ్ళుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా.. పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు పిలుపునిస్తోంది. కానీ ఉమ్మడి కృష్ణాలోని నియోజకవర్గాల ఇన్చార్జ్‌లు చాలామంది అధిష్టానం పిలుపునిచ్చిన స్థాయికి తగ్గట్టుగా స్పందించడం లేదన్నది పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ. ఈ వ్యవహారం పెద్దల దృష్టికి కూడా వెళ్ళిందట. దీంతో వివిధ నియోజకవర్గాల ఇన్చార్జ్‌లు, స్థానిక నేతల పనితీరుకు సంబంధించిన ఫీడ్ బ్యాక్ రిపోర్ట్స్ తెప్పించుకుంటున్నట్టు తెలుస్తోంది. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల అక్రమాలకు సంబంధించి స్థానిక పార్టీ నేతలు అనుకున్న స్థాయిలో రెస్పాండ్ అవ్వటం లేదన్నది ఫ్యాన్ అధిష్టానం అభిప్రాయం. కేవలం కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే ఇన్చార్జ్‌లు అనుకున్న స్థాయిలో స్పందిస్తున్నారని, ఎక్కువ చోట్ల సైలెంట్ మోడ్‌లో ఉండటంపై ఆరా తీస్తున్నారట. ప్రధానంగా మచిలీపట్నం రాజకీయాలు గతంలో లేనంత హాట్ హాట్ గా మారిపోయాయి. ఇక్కడ నిత్యం మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి పేర్ని నాని వర్గాల మధ్య నువ్వా నేనా అన్నట్టు ఉంటోంది. మంత్రికి వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు పేర్ని. నియోజకవర్గంలో ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగితే వాటిపై కూడా క్షేత్రస్థాయికి వెళ్ళి ఆందోళనకు దిగుతున్నారు. పామర్రులో ఇసుక, మట్టి దోపిడీ, పేకాట, చెరువు తవ్వకాల మీద మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ ఆందోళన చేయటంతో పాటు సోషల్ మీడియాలో కూడా ఎమ్మెల్యే తీరుపై విమర్శలు చేస్తున్నారు. పెనమలూరులో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వ్యవహారాలపై ఇన్చార్జ్ దేవభక్తుని చక్రవర్తి నిత్యం ఆందోళనకు చేయటం ద్వారా ఎమ్మెల్యే కంట్లో నలుసుగా మారారనేది లోకల్ టాక్. అటు నందిగామలో మొండితోక బ్రదర్స్ వర్సెస్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్న విధంగా వ్యవహారం మారింది. ఈ పోరులో మొండి తోక బ్రదర్స్ పై స్థానికంగా పలు కేసులు కూడా నమోదయ్యాయి. అటు వల్లభనేని వంశీ కూడా ఎన్ని కేసులు పెడుతున్నా గన్నవరంలో ఇళ్ళ పట్టాల సమస్యకు సంబంధించి నేరుగా జిల్లా కలెక్టర్ కలిసి మరి ఫిర్యాదులు చేస్తున్నారు. మైలవరంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, ఆయన బావమరిది పోసాని కోటేశ్వర రావు నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారంటూ ఆరోపిస్తున్నారు జోగి రమేష్. బూడిద, మైనింగ్,మట్టి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ధ్వజమెత్తుతున్నారాయన. వీళ్ళు తప్ప మిగతా ఎవరూ పార్టీ ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని వైసీపీ అధిష్టానం గుర్తించినట్టు తెలిసింది. ప్రధానంగా విజయవాడ నగరాన్ని పరిశీలిస్తే ఇక్కడ నుంచి గతంలో వెలంపల్లి శ్రీనివాస్ మంత్రిగా పని చేశారు. కానీ అధికారం కోల్పోయిన దగ్గర నుంచి ఆయన పార్టీ ఆదేశించిన కార్యక్రమాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు తప్ప నియోజకవర్గంలో పెద్దగా ప్రత్యక్ష ఆందోళనలు నిర్వహించడం లేదని నాయకులే మాట్లాడుకుంటున్నారు. విజయవాడ సెంట్రల్ నుంచి ఇన్చార్జ్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కూడా పెద్దగా నోరు విప్పని పరిస్థితి ఉందనేది లోకల్ టాక్.

మల్లాది విష్ణు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బోండా ఉమా సైతం ఆయన మీద పెద్దగా విమర్శలు చేయలేదన్న సంగతి గుర్తు చేసుకుంటున్నారు స్థానికులు. ఎన్నికల సమయంలో గద్దె రామ్మోహన్ పై అనేక విమర్శలు చేసిన తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ దేవినేని అవినాష్ ఇప్పుడు జిల్లా అధ్యక్షుడు కావడంతో నియోజకవర్గం కంటే జిల్లా వ్యవహారాలపై ఫోకస్ పెడుతున్నారట. ఇక జగ్గయ్యపేటలో కొత్తగా ఇన్చార్జ్ పదవి పొందిన నాగేశ్వరరావు,

# జనరేషనల్ ట్రామా పై రష్మిక షాకింగ్ కామెంట్స్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా రీసెంట్ గా చేసిన వ్యాఖ్యలు తల్లిదండ్రుల పెంపకం, పిల్లలపై అంచనాలు వంటి అంశాలపై సమాజంలో విస్తృత చర్చకు దారితీశాయి. పిల్లలను కనడమనేది కేవలం సహజ ప్రక్రియ మాత్రమే కాకుండా ఒక బాధ్యతతో కూడిన నిర్ణయం అని ఆమె అభిప్రాయపడ్డారు. అంతే కాదు, చాలా సందర్భాల్లో మనుషులు తమ వారసత్వాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతోనే పిల్లలను కనాలని భావిస్తారని, ఈ కోణంలో చూస్తే అది కొంతవరకు స్వార్థపూరిత ఎంపికగా కూడా కనిపిస్తుందని ఆమె వ్యాఖ్యానించారు. దీంతో రష్మిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా రష్మిక ముఖ్యంగా పిల్లలపై తల్లిదండ్రులు పెట్టే ఎమోషనల్ ప్రెజర్ గురించి ప్రస్తావించారు. చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు తాము సాధించలేని లక్ష్యాలను పిల్లల ద్వారా సాధించాలని ప్రయత్నించడం కామన్ అయిపోయిందని ఆమె పేర్కొన్నారు. తమ గత అనుభవాలు, బాధలు, ఆశలు అన్నీ కలిపి పిల్లలపై మోపడం వల్ల వారి వ్యక్తిత్వం దెబ్బతింటుందని హెచ్చరించారు. పిల్లలు తల్లిదండ్రుల కలల్ని నెరవేర్చడానికి పుట్టరని, వారు తమ సొంత లక్ష్యాలతో, వ్యక్తిత్వంతో ఎదగాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఇక జనరేషనల్ ట్రామా అనే అంశాన్ని కూడా రష్మిక ప్రస్తావించడం చర్చకు కొత్త కోణాన్ని తీసుకొచ్చింది. ఒక తరం ఎదుర్కొన్న భావోద్వేగ గాయాలు, అసురక్షిత భావాలు తదుపరి తరానికి అనుకోకుండా బదిలీ అవుతుంటాయని, వాటిని పరిష్కరించకుండా ముందుకు సాగితే పిల్లలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆమె హెచ్చరించారు. తల్లిదండ్రులు ముందుగా తమ సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించుకోవాలని, అప్పుడు మాత్రమే పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించగలరని ఆమె సూచించారు. ప్రేమ అనేది పిల్లల సక్సెస్‌లపై ఆధారపడకూడదని, అది నిరుపాధికంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. పిల్లలు పుట్టమని అడగరని, మనమే వారిని ఈ ప్రపంచంలోకి తీసుకువస్తామని, అలాంటప్పుడు వారిని ఎంతో అపురూపంగా చూసుకోవాలని, పిల్లల్ని తమ ఆశయాలను నెరవేర్చేవారిలా కాకుండా, స్వతంత్ర వ్యక్తులుగా చూడాలని ఆమె సూచించారు. అయితే ఈ కామెంట్స్ కు విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆమె అభిప్రాయాలను సమాజంలో మార్పుకు దారితీసే ధైర్యమైన ఆలోచనగా అభివర్ణిస్తుంటే, మరికొందరు సంప్రదాయ కుటుంబ విలువలకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శిస్తున్నారు. మొత్తంగా చూస్తే, రష్మిక మందన్న చేసిన వ్యాఖ్యలు తల్లిదండ్రుల పెంపక విధానాలపై కొత్త ప్రశ్నలను లేవనెత్తాయి. పిల్లలను ఒక బాధ్యతగా మాత్రమే కాకుండా, స్వతంత్ర వ్యక్తులుగా గౌరవించే దిశగా ఆలోచించాలని ఆమె సూచన కనిపిస్తోంది.

# చీరకట్టులో తడి అందాలతో ఆకట్టుకుంటున్న హీరోయిన్!



సినిమాలలో అవకాశాలు లేకపోతేనేమ్ సోషల్ మీడియా ద్వారా అభిమానులకు చేరువ అవ్వచ్చు కదా అనే కోణంలో సెలబ్రిటీలు కూడా అందాలు ఆరబోస్తూ ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా అమ్మడి అందాలకు ఫాన్స్ ఫిదా అవ్వడమే కాకుండా ఫాలోవర్స్ గా కూడా మారుతున్నారు. ఇకపోతే అలా అందాలతో ఆకట్టుకుంటూ తడి అందాలతో చీరకట్టులో నెటిజన్స్ కి చెమటలు పట్టించిన బ్యూటీ నందిని రాయ్. ఈమె అసలు పేరు నీలం గౌప్రాణీ. తాజాగా తనకి ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా చీరకట్టులో రెండు జడలు వేసుకొని అందాలు ఆరబోస్తూ ఫోటోను పంచుకుంది. తెల్లచీరలో అందాలు ఆరబోస్తూ.. ఒక చేతిలో చెట్టు కొమ్మను పట్టుకొని.. మరొక చేతిలో మల్లెపూలు పట్టుకొని అభిమానులను తన అందాలతో ఉక్కిరి బిక్కిరి చేసింది. ఈ ఫోటోని అభిమానులతో పంచుకుంటూ..” నేను చీర కట్టుకునే విధానంలో కవిత్వం ఉంది”అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. మొత్తానికి అయితే చాలా అందంగా ముస్తాబయి.. తడి అందాలతో వేసవి వేళ తొలకరి జల్లుల్లో తడుస్తూ మెస్మరైజ్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం నందిని షేర్ చేసిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

# కల్కి సీక్వెల్ ఎంతవరకు వచ్చింది?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం కల్కి 2898 ఏడీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన ఆ మూవీ.. ఇండియన్ సినిమాను కొత్త స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ ఎలా ముందుకు సాగుతోంది? ప్రభాస్ నుంచి ఎలాంటి సర్ప్రైజ్ లు ఉండబోతున్నాయి? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ రూపొందిస్తున్న ఆ సీక్వెల్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇప్పటికే కొంత భాగం పూర్తవ్వగా, తాజాగా మరో కీలక షెడ్యూల్ ప్రారంభమైనట్లు సమాచారం. ముఖ్యంగా కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ పై కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. మొదటి భాగంతో పోలిస్తే వీరి పాత్రలకు ఈసారి మరింత స్పేస్ ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా వీరిద్దరూ ప్రభాస్ తో కలిసి వచ్చే సీన్స్ సినిమాకు హైలైట్ గా నిలిచే అవకాశముంది. ఇప్పుడు ఆ షెడ్యూల్ లో ప్రభాస్ కూడా జాయిన్ కానున్నారని టాక్ వినిపిస్తోంది. మొదటి భాగంలో ప్రభాస్ రెండు వేరియేషన్స్ లో కనిపించారు. భైరవగా ప్రధాన కథను నడిపించిన ఆయన, కర్ణుడిగా కేవలం కొన్ని నిమిషాలే కనిపించినా మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. అయితే సీక్వెల్ లో కర్ణుడి పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఉండబోతుందని సమాచారం. దాదాపు అరగంట పాటు ఆ పాత్రను చూపించేలా ప్లాన్ చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో ప్రభాస్ నుంచి మరో కొత్త లుక్ కూడా ఉండొచ్చని టాక్ వినిపిస్తోంది. అదే సినిమాకు బిగ్ సర్ప్రైజ్ ఎలిమెంట్ గా మారుతుందని ప్రచారం జరుగుతోంది. కొన్నిరోజులుగా హైదరాబాద్ లోని భారీ సెట్లలో ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. ఈ నెలలోనే ప్రభాస్ పై కీలక యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రభాస్ మరోవైపు స్పిరిట్, ఫౌజీ వంటి ప్రాజెక్టులతో కూడా బిజీగా ఉన్నారు. అయినప్పటికీ కల్కి సీక్వెల్‌ను వేగంగా పూర్తి చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వైజయంతీ మూవీస్ అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఆ చిత్రానికి సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్నారు. హాలీవుడ్ రేంజ్ విజువల్స్, అద్భుతమైన ప్రొడక్షన్ వాల్యూస్ తో రూపొందుతున్న ఆ సీక్వెల్ పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో సీక్వెల్ కు సంబంధించి టైటిల్ విషయంలో ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. కర్ణ 3102 బీసీ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. మహాభారతంలోని కర్ణుడి పాత్ర చుట్టూ తిరిగే అవకాశం ఉండటంతో టైటిల్ కు ప్రాధాన్యం ఇస్తున్నారనే చర్చ జరుగుతోంది. అయితే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ఏదేమైనా కల్కి సీక్వెల్ కేవలం కథ పరంగా మాత్రమే కాకుండా, విజువల్స్ పరంగా కూడా మరింత గ్రాండ్ గా ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రభాస్ నుంచి వచ్చే సర్ప్రైజ్ ఎలిమెంట్స్ ఆ చిత్రాన్ని మరో స్థాయికి తీసుకెళ్లే అవకాశముంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

# స్టన్నింగ్ లుక్ లో సెల్ఫీ ఫోజులతో ఆకట్టుకుంటున్న బుట్ట బొమ్మ!

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో బుట్ట బొమ్మగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న పూజా హెగ్డే గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకొని ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ గత కొంతకాలంగా సరైన అవకాశాలు లేక వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ఒక్క హిట్ కోసం ఎదురుచూస్తోంది. ప్రస్తుతం హిందీలో, తమిళ్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె ఇటు ఇన్స్టాగ్రామ్ వేదికగా కూడా అందాలు ఆరబోస్తూ మరింత ఫాలోయింగ్ పెంచుకునే పనిలో పడింది. అందులో భాగంగానే తాజాగా బ్లూ అవుట్ ఫిట్ లో సెల్ఫీ ఫోజులతో షేర్ చేసిన కొన్ని ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మిడ్ నైట్ బ్లూ ఎంబ్రాయిడరీ లెహంగా ధరించిన ఈమె.. స్ట్రా ప్లేస్ బ్లౌజ్ ధరించి, డైమండ్ చౌకర్ తో.. సహజ సిద్ధమైన స్ట్రెయిట్ హెయిర్ తో తన అద్భుతమైన మేకోవర్ ను పూర్తి చేసింది.



వ్యానిటీ మిర్రర్లో సెల్ఫీ ఫోజులతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి .ఇదిలా ఉండగా ఈమె హిందీలో హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటిస్తోంది. జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ఇటీవల ఈ సినిమా నుండి విడుదలైన వావ్ పాట ఇప్పటికే లక్షలాది వీక్షణలను దాటి అన్నిచోట్ల ట్రెండింగ్ లో నిలిచింది. బాలీవుడ్ లోనే కాకుండా ఇటు సౌత్ లో కూడా ఈ పాటకు విపరీతమైన రెస్పాన్స్ లభిస్తోంది. ఇందులో ఈమెతో పాటు మృణాల్ ఠాకూర్ కూడా హీరోయిన్గా నటిస్తోంది.

# సిల్క్ చీరలో క్లాసిక్ లుక్ తో మెస్మరైజ్ చేస్తున్న బ్యూటీ!

అందం అభినయంతో ఆకట్టుకుంటూ అవకాశాలు అందుకుంటూ.. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ దూసుకుపోతున్నారు హీరోయిన్లు. సినిమాల ద్వారానే కాకుండా ఇటు సోషల్ మీడియా ద్వారా కూడా అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు.. ఈ క్రమంలోనే తన అందాలతో మెస్మరైజ్ చేస్తూ నడుము అందాలతో గిలిగింతలు పెట్టేస్తోంది బన్నీ బ్యూటీ శ్రద్ధాదాస్. అల్లు అర్జున్ హీరోగా వచ్చిన ఆర్య 2 సినిమాలో అల్లు అర్జున్ ని ప్రేమించే అమ్మాయి పాత్రలో చాలా చక్కగా ఒదిగిపోయింది ఈ ముద్దుగుమ్మ. అందులో ఈమె పెర్ఫార్మెన్స్ కి మంచి మార్కులే పడ్డాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్ అయిపోయిన శ్రద్ధాదాస్ తాజాగా లేటెస్ట్ ఫోటోషూట్ ను అభిమానులతో పంచుకుంది. ఇన్స్టాగ్రామ్ వేదికగా క్రీం కలర్ సిల్క్ చీర కట్టుకొని అందాలతో హొయలు పోయింది. క్రీం కలర్ శారీ, బ్లౌజ్ ధరించి జుట్టును ఫ్రీగా వదిలేసి.. తన అందాలతో మెస్మరైజ్ చేసింది. పరదా చాటున అందాలు అధరహో అనే రేంజ్ లో శ్రద్ధాదాస్ షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇకపోతే తన నెక్ ను ముత్యాలతో పొదిగిన చౌకర్తో ఫుల్ ఫిల్ చేయగా.. అదే ముత్యాలతో డిజైన్ చేసిన చేతి ఉంగరాలను ధరించి సింపుల్ లుక్ లో అందరి దృష్టిని ఆకట్టుకుంది శ్రద్ధదాస్ . తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అభిమానులకు కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇకపోతే ఇన్స్టాగ్రామ్ వేదికగా ఈమె షేర్ చేసిన ఫోటోలు చూసి అభిమానులు గార్జియస్ అని కామెంట్ చేస్తుంటే.. మరొకరు “సాధారణంగా నేను కామెంట్ చేయను.. కాకపోతే నీ అందాలు చూసి ఆగలేక కామెంట్ చేస్తున్నాను” అంటూ పెట్టారు. ఇంకొకరు అయితే” నీకు బాయ్ఫ్రెండ్ కావాలని ఉంది” అని ఇలా తమకు నచ్చిన విధంగా ఈమెపై ప్రశంసలు కురిపిస్తూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికైతే శ్రద్ధదాస్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. 1987 మార్చి 4న ముంబై మహారాష్ట్రలో శ్రద్ధదాస్ జన్మించింది. ఈమె తండ్రి వ్యాపారవేత్త కాగా తల్లి గృహిణి. వీరు పురూలియా నుండి ముంబై వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. ముంబైలోనే తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన ఈమె ముంబై విశ్వవిద్యాలయం నుండి జర్నలిస్ట్ రంగంలో డిగ్రీ పట్టా కూడా అందుకుంది. తొలిసారి 2008లో అల్లరి నరేష్ హీరోగా ఈశ్వర్ దర్శకత్వంలో వచ్చిన రొమాంటిక్ కామెడీ మూవీ సిద్దు ఫ్రం శ్రీకాకుళం సినిమా ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న శ్రద్ధాదాస్.. ఆ తర్వాత టార్గెట్, అధినేత , ఆర్య 2 , డార్లింగ్ , నాగవల్లి, ముగ్గురు , మొగుడు ఇలా పలు చిత్రాలలో నటించింది. ఇక తెలుగులోనే కాకుండా హిందీ, కన్నడ , మలయాళం లో కూడా నటించిన ఈమె.. ఒక వెబ్ సిరీస్ లో కూడా సందడి చేసింది.






## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ....

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం లోని లక్ష్మాపూర్, సోమర్యాగడి తాండ గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం స్థానిక ఎంపీడీఓ తాహెరా బేగం, ఎంపీ ఓ ప్రకాష్, ఈజీఎస్ ఏపిఓ వినోద్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఇతర అధికారులతో కలిసి ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం ఎంపిడివో మాట్లాడుతూ... కూలీల సంఖ్యను ఇంకా పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచించారు. కొలతల ప్రకారం పనులు చేస్తే గిట్టుబాటు ధర వస్తుందన్నారు. ఎండ అధికంగా కాస్తున్నందున పనులను ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు పూర్తి చేయాలని ఆమె తెలిపారు . పనులు జరిగే చోటు త్రాగునీరు వసతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో ఆఫీస్ లో ప్రతి సోమవారం 'ప్రజా వాణి' కార్యక్రమం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రాల్లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఇకపై డివిజన్ స్థాయిలో కూడా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు స్థానిక ఆర్ డి ఓ ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు సైతం జారీ అయ్యాయని ఆయన స్పష్టం చేశారు. ఇకపై వచ్చే సోమవారం నుండి ఎల్లారెడ్డి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో అన్ని శాఖల డివిజనల్ స్థాయి అధికారుల తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## కామారెడ్డి ఎమ్మెల్యే కె.వి.ఆర్ పై 'పరువు నష్టం దావా కేసు' నమోదు...

**- ఈ నెల 20న నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరుకావాలని నోటీసులు**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 ప్రజా కలం : కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పై హైదరాబాద్ నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా కేసు నమోదయింది. దీంతో రాష్ట్రంలోనే కామారెడ్డి రాజకీయాలు మరోసారి రసవత్తరంగా మారాయి. గత మున్సిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఆ వ్యక్తిగత ఆరోపణల అంశం ఇప్పుడు ఎమ్మెల్యేకు కోర్టు నోటీసులు జారీ చేసేవరకు వెళ్లింది. గత ఫిబ్రవరి 17న షబ్బీర్ అలీ తనయుడు ఇలియాస్?పై ఎమ్మెల్యే చేసిన రేప్ కేసు ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. తాజాగా ఈ ఆరోపణలపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు ఎమ్మెల్యే కెవిఆర్ కు నోటీసులు జారీ చేసింది. శనివారం కామారెడ్డి పట్టణంలోని ఆర్?అండ్?బీ గెస్ట్ హౌస్?లో సంబంధిత కేసు వివరాలను హైకోర్టు న్యాయవాది సుమంత్ మీడియాకు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాక ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి షబ్బీర్ అలీ కొడుకు ఇలియాస్?పై రేప్ కేసు బయటకు తీస్తా అంటూ ఫిబ్రవరి 17, 21న మాట్లాడారని తెలిపారు. అవాస్తవాలు, అసత్య ప్రచారం చేశారని ఇలియాస్ తన పరువుకు భంగం కలిగించారని, కనీసం తనపై పిటీ కేసు కూడా లేదని ఎమ్మెల్యేపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో క్రిమినల్ డిఫర్మేషన్ కేసు వేశారన్నారు. ఫిబ్రవరి 25 నుంచి లీగల్ ప్రాసెస్ మొదలైందని, 28న కోర్టులో కేసు దాఖలు చేయడం జరిగిందని న్యాయవాదులు పేర్కొన్నారు. దాంతో కోర్టు ఆధారాలను పరిశీలించి ఈ నెల 20న కోర్టుకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు నోటీసులు జారీ చేసిందని వారు తెలిపారు. ఒకసారి ప్రజాప్రతినిధుల కోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత ఎవరైనా కోర్టుకు హాజరు కావాల్సిందేనన్నారు. ఎమ్మెల్యే వద్ద ఆయన చేసిన ఆరోపణలకు సంబంధించిన కేసు ఫైల్స్ ఉంటే కోర్టులో సమర్పించవచ్చన్నారు. ఈ సమావేశంలో న్యాయ వాదులు గంగారాం, సతీష్, రాజు పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆఫీస్ లో ప్రతి సోమవారం 'ప్రజా వాణి' కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 ప్రజా కలం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రాల్లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఇకపై డివిజన్ స్థాయిలో కూడా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు స్థానిక ఆర్ డి ఓ ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు సైతం జారీ అయ్యాయని ఆయన స్పష్టం చేశారు. ఇకపై వచ్చే సోమవారం నుండి ఎల్లారెడ్డి పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో అన్ని శాఖల డివిజనల్ స్థాయి అధికారుల తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ప్రధాని మోదీ పర్యటనతో కేసీఆర్, రేవంత్ వెన్నులో వణుకు పుట్టడం ఖాయం

**- పరేడ్ గ్రౌండ్లో మూడు లక్షల మందితో భారీ బహిరంగ సభ**

**- ప్రెస్ మీట్ లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 ప్రజా కలం : త్వరలోనే తెలంగాణలో పర్యటించ నున్న ప్రధాని మోడీ పర్యటనతో అటు మాజీ సీఎం కేసీఆర్, ఇటు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి వెన్నులో వణుకు పుట్టడం ఖాయమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం మధ్యాహ్నం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఇటీవల ముగిసిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం మొట్టమొదటి సారిగా తెలంగాణాలో ప్రధాని మోదీ పర్యటించడం ప్రతిపక్ష పార్టీలలో తాజా చర్చకు దారి తీసిందన్నారు. పశ్చిమ బెంగాల్ తో పాటు మరో రెండు రాష్ట్రాల్లో బీజేపీ గెలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని ఆ పార్టీది ముగియబోతున్న అధ్యాయం అన్నారు. తెలంగాణలో రూ.7,823 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో రూ.2,360 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారన్నారు. అలాగే మహబూబ్?నగర్ 161 నేషనల్ హైవేపై నాలుగు లైన్ల రహదారి పనులకు రూ.3,175 కోట్లతో శంకుస్థాపన చేస్తారన్నారు. అమృత్ భారత్ పథకం కింద రూ.40 కోట్లతో ఆధునీకరించిన రెండు రైల్వే స్టేషన్లు, రూ.200 కోట్లతో వరంగల్?లో నిర్మించిన పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కు, రూ.611 కోట్లతో నిర్మించిన రైల్వే టెర్మినల్స్, రూ.1243 కోట్లతో కాజీపేట- విజయవాడ వరకు మూడు లైన్ల రైల్వే పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్?లో సుమారు మూడు లక్షల మందితో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రతిపక్ష, ప్రాంతీయ పార్టీలన్నీ పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసి భవిష్యత్తులో వారి సమాధిని వారే తవ్వుకున్నారన్నారు. వచ్చే 17వ లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేయిస్తామని, ఎవరు వ్యతిరేకంగా ఓటు వేసినా ఆగదన్నారు. అయితే మెజారిటీ 543 ఉంటుందా.. 800 ఉంటుందా.. 700 ఉంటుందా అనేది చెప్పలేమన్నారు. గడిచిన పార్లమెంట్ సమావేశాల్లో ఏ పార్టీ మహిళా బిల్లుకు వ్యతిరేకమో బట్ట బయలైందన్నారు. తెలంగాణలో పురుడు పోసుకున్న టీఆర్ఎస్ పార్టీ ఎవరిపై ప్రభావం చూపదన్నారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆమె తండ్రి, అన్న చేసినవన్నీ బయటపెడు తుందన్నారు. లిక్కర్ స్కాంలో ఎవిడెన్స్ లేవని మాత్రమే కోర్టు చెప్పిందని, ప్రస్తుతం ఆ కేసులో సీబీఐ ఎంటరైందని పేర్కొన్నారు. ఎవిడెన్స్ లేవని చెప్పినంత మాత్రాన స్కాం జరగలేదని కాదన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో ఎవరూ సుద్దపూసలు లేరని ఆయన వ్యాఖ్యానించారు. కవిత టీఆర్ఎస్ పార్టీకి సీఎం రేవంత్ సపోర్ట్? ఉందని విమర్శించారు. అంతిమంగా అది బీజేపీకి ప్లస్ అవుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, అరుణ తార, బీజేపీ రాష్ట్ర నాయకుడు బాణాల లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు చదువుకుంటేనే కుటుంబం బాగుపడుతుంది

**- ఎల్లారెడ్డి మున్సిపల్ మేనేజర్ వాసంతి**

**- 'అమ్మకు అక్షరమాల' పై మహిళలకు మున్సిపల్ లో అవగాహన సదస్సు...**






కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే రెండు ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శనివారం 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మేనేజర్ వాసంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు చదువుకుంటేనే ఆ కుటుంబంతో పాటు సమాజం కూడా బాగుపడుతుందన్నారు.

సమాజాభివృద్ధి కోసం మహిళల అక్షరాస్యత ఎంతో అవసరం అన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయసు గల ప్రతి మహిళకు అక్షరజ్ఞానం ఉండేలా ప్రభుత్వం ప్రత్యేకంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు అక్షరాస్యత ప్రాముఖ్యత పై విస్తృతంగా అవగాహన కల్పించారు. మహిళలు చదువు నేర్చుకుంటేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం దుర్గా, శోభారాణి మహిళలకు అక్షరాస్యతపై ప్రేరణాత్మకంగా అవగాహన కల్పించారు. అలాగే ఏఎల్ఎఫ్, ఓబీ, ఆర్పీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'పరుగుల వీరుడు గెరిగంటి లక్ష్మీనారాయణ

**- అవంతిక తెలంగాణ రన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ**

**- 10 కిలోమీటర్ల పరుగు పందాన్ని 51.14 సెకండ్లలో పూర్తి**

**- రాజకీయాలతో పాటు రన్నింగ్ పోటీల్లోనూ సత్తా చాటుతున్న కౌన్సిలర్**









కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 ప్రజా కలం : అతను ఓ రాజకీయ నాయకుడు. సాధారణంగా రాజకీయ నాయకులు ప్రజా జీవితంలో క్షణం తీరిక లేకుండా ఉంటారు. అలాంటి వారికి కాసేపు వ్యాయామం చేద్దామన్న సమయం దొరికే వీలు ఉండదు. కానీ ఇందుకు భిన్నంగా కామారెడ్డి పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ గెరిగంటి లక్ష్మీనారాయణ ప్రతిరోజు ఉదయం సుమారు ఐదు నుండి పది కిలోమీటర్ల పాటు పరిగెత్తనిదే తన దినచర్య ప్రారంభించడు. యువతతో పోటీపడుతూ వర్షం, చలి, ఎండ లను కూడా పక్కనపెట్టి ప్రతిరోజు ఉదయం తన పరుగును ప్రారంభిస్తాడు. ఇలా అతను పరుగు పందెం పోటీల్లో పాల్గొని ఎన్నో మెడల్స్ సంపాదించాడు.

తాజాగా శనివారం ఉదయం పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియం వద్ద నిర్వహించిన అవంతిక తెలంగాణ రన్ కార్యక్రమంలో పాల్గొని 10.2 కిలోమీటర్ల పరుగు పందాన్ని కేవలం 51.14 సెకండ్లలో పూర్తి చేశాడు. మెడల్ కూడా సంపాదించి యువతకు సవాల్ విసిరాడు. సుమారు 40 ఏళ్ల వయసులోనూ ఆరోగ్యంగా ఉంటూ నిత్యం పరిగెడుతూ తోటి రాజకీయ నేతలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాడు. అటు రాజకీయం ఇటు ఆరోగ్యం కాపాడుకుంటూ ఎంతో చలాకీగా ఉంటున్న గెరిగంటి లక్ష్మీనారాయణ మరిన్ని మెడల్స్, పథకాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

## మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జగ్జీవన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ లో పనిచేస్తున్న జిన్న జగ్జీవన్ బదిలీపై వచ్చి శనివారం బాధ్యతలు స్వీకరించారు.

ఈయన గతంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారు. ప్రస్తుతం ఇక్కడ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న మహేష్ కుమార్ ను వి ఆర్ కు పంపినట్లు సమాచారం. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జగ్జీవన్ ను మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది అభినందించారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**- ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 ప్రజా కలం : వరి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని ఎల్లారెడ్డి ఆర్ డి ఓ ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని మాచాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ ప్రేమ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వరి ధాన్యం బస్తాల తూకాన్ని పరిశీలించి, లారీల రవాణా సమస్య లేకుండా చూడాలని సెంటర్ ఇన్చార్జి కి



ఆదేశాలు జారీ చేశారు. ఏవైనా సమస్యలుంటే సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఈ నెలాఖరిలోపు వరి ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని ఆయన ఐకెపి అధికారులకు సూచించారు. ఆయన వెంట ఐకెపి ఎపిఎం రామనారాయణ గౌడ్, ఐకెపి సిబ్బంది, సెంటర్ ఇన్చార్జి, సర్పంచ్, తదితరులున్నారు.

స్నేహ సమ్మర్ క్యాంపులో భాగంగా కిషోర బాలికలతో మాట్లాడిన తహసిల్దార్...

స్నేహ సమ్మర్ క్యాంపులో భాగంగా మాచాపూర్ గ్రామ పంచాయతీలో పదిమంది కిషోర బాలికలతో శనివారం తహసిల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్తులో వారు ఏమి కావాలనుకుంటున్నారు అడిగి తెలుసుకున్నారు. ఈ 45 రోజుల సమ్మర్ క్యాంపును కిషోర బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఉన్నతంగా జీవించేందుకు కావలసిన మెళకువలను తెలుసుకోవాలని, కిశోర బాలికలకు ఈ సమ్మర్ క్యాంపు ఒక దిక్సూచిలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గంగమ్మ, ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, వివో బి మణెమ్మ, సాబెరా, సిసి సంధ్య, జిపిఓ, ఆశా వర్కర్, విఓఎ, తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా కార్మిక సంఘం నేతకు ఘన సన్మానం....

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 2 ప్రజా కలం : మే డే దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో పలువురు భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం నాయకులను అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మధుమోహన్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ లేబర్ శశి కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చేతుల మీదుగా శాలువాలు కప్పి సన్మానం చేశారు.




ఈ సందర్భంగా మర్లు సాయిబాబా మాట్లాడుతూ... కామారెడ్డి జిల్లాలో చాలామంది కార్మికులకు లేబర్ కార్డులు లేవని, అందువలన వాళ్లకు ప్రభుత్వం తరఫున ప్రవేశ పెడుతున్న పలు రకాల సంక్షేమ పథకాలు అందడం లేవన్నారు. జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి, బాన్సువాడ కార్మిక శాఖ అధికారులు, జూనియర్ అసిస్టెంట్ సతీష్ రెడ్డి, బి ఎన్ ఆర్ కే ఎస్ జిల్లా కన్వీనర్ బ్రహ్మారెడ్డి, జిల్లా ఇన్చార్జి మర్లు సాయిబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కరీం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దబాలి సాయిలు, ఎల్లారెడ్డి మండల నాయకులు ప్రతాప్, లింగంపేట్ సాయన్న, జిల్లా కార్మిక నాయకులు పాల్గొన్నారు.



## స్నేహ పూర్వకంగా సంఘాలు ఏర్పాటు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)మే 02:

స్నేహ అనే ఆప్ లో కిషోర బాలిక సంఘాల సభ్యుల వివరాలు నమోదు చేసి కిశోర బాలికల సంఘాలకు అవగాహన కల్పించాలని టిఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షుడు భక్తుల మాణిక్యం అన్నారు. ప్రతి గ్రామంలో వివోఏ ప్రస్తుతము (వివోఏ) లకు ఉన్న ( ఎస్ హెచ్ జి) ప్రొఫైల్ ఆప్ యూజర్ ఐడి నే ఉపయోగిస్తూ స్నేహ సంఘాల సభ్యుల వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. మే 2 నుండి జూన్ 10 వరకు కిశోర బాలికల కు ఉన్నతాధికారులు చూపించిన కార్యక్రమాలపై ప్రతి వివోఏలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు వెన్న మురళి, సరళ, లక్ష్మి వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల భయం... కౌన్సిలర్ "అభయం".

### మాట నిలబెట్టుకున్న మూర్తి సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి.
### కౌన్సిలర్‌కు వార్డు ప్రజల అభినందనల వెల్లువ.

సిద్దిపేట ప్రజాకలం మే 02:

మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు చేర్యాపూర్‌లో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కౌన్సిలర్ మూర్తి సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి తీసుకున్న చర్యలు ప్రజలకు ఊరటనిచ్చాయి. గత కొంతకాలంగా కోతులు జనవాసాల్లోకి చేరి తినుబండారాలు ఎత్తుకెళ్లడం, ఇళ్లపై పెంకులను ధ్వంసం చేయడం, చిన్నపిల్లలు, మహిళలను భయపెట్టడం వంటి ఘటనలు



తరచుగా జరుగుతున్నాయి. అంతేకాకుండా వ్యవసాయ పొలాల్లోకి దూసుకెళ్లి పంటలను నాశనం చేయడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమస్యకు పరిష్కారం లేక రైతులు తమ పొలాలను బీడుగా ఉంచే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలర్ సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి స్వంత నిధులతో సుమారు రూ.50 వేల వ్యయంతో రెండు కొండముచ్చులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెప్పించారు. వాటి సంరక్షణ కోసం ప్రత్యేకంగా ఒక వ్యక్తిని నియమించారు.

ఇంతకుముందు 2021లో కూడా సుమారు రూ.40 వేలతో ఒక కొండముచ్చును తెప్పించగా, కరోనా లాక్‌డౌన్ సమయంలో అది తప్పించుకోవడంతో మళ్లీ కోతుల సమస్య పెరిగింది. తాజాగా తీసుకున్న చర్యలతో వార్డులో కోతుల బెడద గణనీయంగా తగ్గి, ప్రజలు, రైతులు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావించి ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం కోతుల బెడద తగ్గడంతో మహిళలు, పిల్లలు భయపడకుండా బయటకు వెళ్లగలుగుతున్నారని, రైతులు సైతం నిర్భయంగా వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. కౌన్సిలర్ దంపతులు తీసుకున్న ఈ నిర్ణయంపై రైతులు, రాజకీయ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు వార్డు ప్రజలు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ సెట్ - 2026

### ఎగ్జామినేషన్ తేది : 03-5-2026 నాడు కలదు, అట్టి 33 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 దీచీూ అమలు : పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి)మే 02:

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్ సమీపంలో మే 03 తేదీ (ఆదివారం)తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ సెట్ – 2026 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్. తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు గలదు. జిల్లాలోని మొత్తం 33 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 దీచీూ (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి ) అమలులో ఉంటుందని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడం నిషేధం. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో తేది:-03-05-2026, నుండి (ఉదయం 06:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు) సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు,జిరాక్స్ షాపులు మరియు స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.

పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని , కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, విద్యార్థులకు " ఆల్ ది బెస్ట్ " తెలిపారు.

## బోయినిపల్లిలో గ్రాండ్‌గా 'టోనీ గే' సెలూన్ ప్రారంభోత్సవం

కంటోన్మెంట్: మే 2: ప్రజా కలం ప్రతినిధి:

ప్రముఖ హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ శృంఖల 'టోనీ గే' (Toni & Guy) తన 90వ బ్రాంచ్‌ను ఎమ్మెల్యే కృష్ణారావు బోయినిపల్లిలో ప్రారంభించారు.లోకల్ ఏరియాలో ఇలాంటి వరల్డ్ క్లాస్ సెలూన్ అందుబాటులోకి



రావడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.? సౌత్ ఇండియా ప్రెసిడెంట్ విజయ్, నిర్వాహకులు అభిలాష్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హెయిర్ డ్రెస్సింగ్,బ్యూటీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ 90వ బ్రాంచ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇది పూర్తిస్థాయి యూనిసెక్స్' సెలూన్ అని, అత్యాధునిక సేవలు ఇక్కడ లభిస్తాయని పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా కస్టమర్లకు సేవలపై 10 శాతం ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు.?ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, పోచయ్య, శ్రీనివాస్, హరినాథ్, పలువురు ప్రముఖ మోడల్స్ ఇతర ముఖ్య నేతలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమాచార హక్కు చట్టాన్ని నీరు గారుస్తున్న సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం అధికారులు.

### - రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ సమాచారం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చిన సమాచారం ఇవ్వని అధికారులు.
### - నూతన కలెక్టర్ జోక్యం చేసుకొని న్యాయం చేయాలి. - సామాజిక కార్యకర్త ఎం. శ్రీధర్ మహేంద్ర.

సంగారెడ్డి ప్రతినిధి మే 02( ప్రజా కలం):

సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయ అధికారుల పై సమాచార కమిషన్ లో అప్పీలు. సమాచారం ఇవ్వని సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రజా సమాచార అధికారి పరిపాలన అధికారి( ఏ ఓ ) మొదటి అప్పిలేట్ అధికారి జిల్లా రెవెన్యూ అధికారి పై తెలంగాణా రాష్ట్ర సమాచార కమిషన్ లో రెండవ అప్పీలు ఫిర్యాదు చేసిన సంగారెడ్డి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ఎం శ్రీధర్ మహేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత సంవత్సరం డిసెంబర్ 29- 2025 సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వివిధ భూ కబ్జా లకు అక్రమంగా 59 జి లో భూమి క్రమ బద్ధీకరణ పై చేసిన ఫిర్యాదు ల మీద సంబందించిన అధికారులు చేసిన విచారణ నివేదిక లు వాటి పై తీసుకున్న చర్యలు మరియు ఈ సెక్షన్ కి చెందిన, లేఖ నెంబర్ ఎల్‌ఆర్ నెంబర్ ఈ2/3375/ 2026: ఈ2/1338/25 కి చెందిన సి సి ఎల్ ఏ కి చెందిన రిఫరెన్స్ నెంబర్ సిఎంఆర్ఓ - ఎల్ ఐ /3137932/ 2025, భూ పరిపాలన కమిషనర్ కార్యాలయం నుండి వచ్చిన లేఖల పై తీసుకున్న చర్యలు ఈ సెక్షన్ లో ఉన్న పెండింగ్ ఫైల్ సమాచారం కోరగా సమాచారం కోసం దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నా ఇవ్వడం సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ కార్యాలయం లోని ఈ సెక్షన్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని. వెంటనే సమాచారం కోసం చేసిన దరఖాస్తు అప్పీలు విచారణ చేసి సమాచారం ఇవ్వని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజా సమాచార అధికారి మరియు అప్పీలు అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోని దరఖాస్తు లో కోరిన పూర్తి సమాచారం సంబందించిన అధికారులు ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర సమాచార కమిషన్ లో రెండవ అప్పీలు ఫిర్యాదు చేసిన




సామాజిక కార్యకర్త కు కలెక్టర్ కార్యాలయం ఈ సెక్షన్ లో ఉన్న అధికారులని వాపోయారు. ఇకనైనా సంవత్సర శాఖ ఆదేశాల మేరకు సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ పై డీజీపీ సీవీ ఆనంద్ సమీక్ష

### -త్వరలో ట్రాఫిక్ మేనేజ్మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో'
### - వేగ నియంత్రణ, ప్రమాదాల నివారణ లక్ష్యం



హైదరాబాద్: మే 2: ప్రజాకలం ప్రతినిధి

గ్రేటర్ హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డు పై ఇటీవల చోటు చేసుకుంటున్న వరుస ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ సి.వి. ఆనంద్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నివారణే లక్ష్యంగా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారని డీజీపీ వెల్లడించారు.

వేగ నియంత్రణే లక్ష్యం

వాహనాల వేగాన్ని కచ్చితంగా నియంత్రించడంతో పాటు, భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి రాజీ పడకూడదని డిజిపి స్పష్టం చేశారు. నగరంలో వాహనదారులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీసులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు సరికొత్త వ్యూహాలను అవలంబించాలని సూచించారు.

-త్వరలో ట్రాఫిక్ మేనేజ్మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో-

రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ట్రాఫిక్ మేనేజ్మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో'ను ఏర్పాటు చేయనుందని డిజిపి వెల్లడించారు. దీనికి సంబంధించిన కసరత్తు వేగంగా జరుగుతోందని, ఈ బ్యూరో అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ నిర్వహణలో పెను మార్పులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉల్లంఘునుల పై కఠిన చర్యలు

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారిపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ఉధృతం చేయాలని హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలన్నారు.క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో ?జీహెచ్ఎంసీ పరిధిలోని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్లు, డీసీపీలు నిర్వహించిన ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ చందన దీప్తి, డీసీపీలు రాహుల్ హెగ్డే, కాజల్ సింగ్, రాహుల్ రెడ్డి, అవినాష్ కుమార్, శేషాద్రిని రెడ్డి, శ్రీనివాస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల, పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగడిపేట ఆంజనేయ స్వామి ఆలయంలో మరకత లింగేశ్వర విగ్రహ ప్రతిష్ట

గజ్వేల్:02 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ అంగడిపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా మరకత లింగేశ్వర శివ పంచాయతన సహిత నవగ్రహ యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట మహోత్సవము,హోమం నిర్వహించి ఆలయ కమిటీ



ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు.శుక్రవారం రాత్రి ఘనంగా శ్రీ సీతారాముల,పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా పురోహితులు మోహన్ శర్మ మాట్లాడుతూ అంగడిపేట ఆంజనేయస్వామి ఆలయంలో మరకత లింగేశ్వర సహిత శివ పంచాయతన నవగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు, సీతారాముల కళ్యాణం,పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం,కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామివారి అనుగ్రహం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గుడాల దామోదర్, దుబకుంట లక్ష్మణ్,కైలాస శ్రీనివాస్, బెజుగామ రాజు,విజయ్, ప్రభాకర్,శ్రీహరి,కాపర్తి వైకుంఠం,కైలాస ప్రశాంత్,షేర్ల నర్సింలు, బైరి రవి, సూరజ్, ఆలయ కమిటీ సభ్యులు దాతలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ప్రారంభిస్తే, స్థానికుడి కబ్జా

### ప్రజలు ఫిర్యాదు చోద్యం చూస్తున్న అధికారులు



కంటోన్మెంట్: మే 2: ప్రజా కలం ప్రతినిధి

అది ప్రభుత్వ భూమి.. ప్రజల కోసం పార్క్ గా అభివృద్ధి చేశారు. అందరి ఆహ్లాదం కోసం అన్ని హంగులతో సుందరంగా తీర్చిదిద్దారు. సుందరమైన పార్క్ ను స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలు కోసం నిధులు ఖర్చు చేసి మంచి మార్కులు కొట్టేశారు. కానీ ఆయన ప్రారంభించిన ఈ పార్క్ లో దొంగలు పడ్డారు. ప్రజా ధనంతో నిర్మాణం చేసిన కొన్ని వస్తువులను ఓ వ్యక్తి తొలగించడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. అన్ని తానే అన్నట్లు వ్యవరిస్తూ.. ఈ భూమి తనదే అన్నట్లు చక్కబెట్టారు. ప్రభుత్వ భూమి అని స్థానికులు చెబుతున్నా.. సదరు వ్యక్తి అవేం పట్టనట్లు తన పని తాను చేసుకుంటున్నారు. స్థానిక వ్యక్తి ఆ పార్క్ ను కబ్జా చేస్తున్నారని స్థానికులు తెలిపారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని ఏడవ వార్డ్ గన్ రాక్ పార్కు స్థలాన్ని ఘనలింగం అనే స్థానిక వ్యక్తి ఆక్రమించి, పార్క్ లో ఏర్పాటు చేసిన చైర్ లను తొలగించారు. ఈ ఆక్రమణపై స్థానికులు పలుమార్లు పోలీసులకు, కంటోన్మెంట్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. ఆ పై ఫిర్యాదులు చేశారు, అయినా సరే, అధికారుల్లో ఉలుకూ లేదు పలుకూ లేదని స్థానికులు ఆరోపించారు. బోర్డు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక మతలబు ఏంటన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.? అసలైన ట్విస్ట్ ఏంటంటే.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన ఆ ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఇటీవల ప్రారంభించారు. పార్క్ ను ప్రారంభించి కొద్దీ రోజుల్లోనే ఆక్రమణకు గురి కావడంతో స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. పార్కు స్థలాన్ని ఒక వ్యక్తి ఎలా కబ్జా చేస్తారు? దానికి అధికారిక ముద్ర ఎలా వేస్తారు? ప్రభుత్వ భూమిని ఆక్రమించే ధైర్యం అతనికి ఎక్కడి నుంచి వచ్చింది? అని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే శ్రీ గణేష్,కంటోన్మెంట్ సీఈఓ, పోలీసులు స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.తక్షణమే ఆ ఆక్రమణలను తొలగించి,పార్కును ప్రజలకుఅందుబాటు లోకి తీసుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ భూ కబ్జాపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సి ఉన్నది..




## హుస్నాబాద్‌లో 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం.



సిద్దిపేట ప్రజాకలం మే 02.

హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో శనివారం ప్రభుత్వం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత విద్యుత్, పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు వివరించారు.

అలాగే రహదారుల విస్తరణ, గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధి, పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు. హుస్నాబాద్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ కే.హైమావతి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నామని తెలిపారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా భద్రతను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజి చెక్కులు, వివిధ సంక్షేమ పథకాల చెక్కులు పంపిణీ చేయగా, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సమిష్టి సహకారంతో ఇస్నాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి..

- ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక..
- ప్రజా సంక్షేమం..అభివృద్ధి లక్ష్యంగా పనిచేయండి..
- పూర్తి పారదర్శకతతో నిధుల కేటాయింపు..
-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..
-ప్రశాంతంగా ముగిసిన కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక..
-ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్..
-బిఆర్ఎస్ ఖాతాలో నాలుగు కో ఆప్షన్ పదవులు..



పటాన్ చేరు మే 2(ప్రజా కలం )ప్రతినిధి

పటాన్చెరు ప్రజలు నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను పూర్తి పారదర్శకతతో నిర్వహించడంతోపాటు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతూ.. ఇస్నాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాలకవర్గానికి సూచించారు

శనివారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమానికి హాజరై ఓటు హక్కు వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ తరపున ప్రతిపాదించిన విష్ణువర్ధన్ రెడ్డి, బండ సోనియా, నిజాముద్దీన్ బాబా, ఆసియా బేగంలు పూర్తి మెజారిటీతో కో ఆప్షన్ సభ్యులుగా ఎంపికయ్యారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రతి కౌన్సిలర్ తమ వార్డు పరిధిలో నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి నిబద్ధతతో పని చేయాలని కోరారు. ఇప్పటికే 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్లు పూర్తయ్యాయని.. అతి త్వరలో వీటికి శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. అధికార, ప్రతిపక్షం అని తేడా లేకుండా ప్రతి వార్డుకి సమస్థాయిలో నిధుల కేటాయింపులు చేయాలని పాలకవర్గానికి సూచించారు. ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందిస్తూ పారదర్శక పరిపాలన అందించాలని సూచించారు. నూతన కోఆప్షన్ సభ్యులకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుమలత, కమిషనర్ వెంకట కిషన్, సీనియర్ నాయకులు గడిల శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్లు మమత, వెంకటేష్. ఆంజనేయులు. రాహుల్ రెడ్డి, ఈశ్వరమ్మ, కిషోర్ రెడ్డి, మంజుల, సంధ్య, నరేందర్ రెడ్డి, పాండు, లత, రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## యువత ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి - గజ్వేల్ ఏసిపి నరసింహులు




గజ్వేల్:02 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

యువత ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని గజ్వేల్ ఏసిపి నరసింహులు పేర్కొన్నారు.గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో గల ఎసిపి కార్యాలయంలో శనివారం రాచకొండ సొల్యూషన్స్( కాంపిటేటివ్ కోచింగ్ సెంటర్) ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ కు సంబంధించిన పోస్టర్లను, స్టడీ మెటీరియల్ రాచకొండ గ్రూప్స్ చైర్మన్,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాచకొండ ప్రశాంత్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసిపి నరసింహులు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని తపన ఉన్నా. శిక్షణ అందించేవారు లేక ప్రవేశ పరీక్షల్లో రాణించలేకపోతున్నారని పేర్కొన్నారు. అటువంటి వారికి గజ్వేల్ పట్టణంలో ప్రతిష్టాత్మకంగా పేద నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల లక్ష్యసాధన కొరకు రాచకొండ ప్రశాంత్ అందిస్తున్న ఉచిత కాంపిటేటివ్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని,సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నార. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఇంతగానో కష్టపడుతుంటారని, వారి కలలను సాకారం చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. జీవితం ఎంతో విలువైందని... సమయాన్ని వృథా చేయకుండా ఉద్యోగ సాధన ధ్యేయంగా అడుగులు వేయాలన్నారు. కాగా రాచకొండ కాంపిటేటివ్ కోచింగ్ సెంటర్లో నిరుద్యోగ యువత కోసం ఉచితంగా కోచింగ్ ఇవ్వడం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాచకొండ సొల్యూషన్స్ ప్రతినిధులు శ్రీనివాస్,రమణాకర్, రామకృష్ణ,శ్రీ సాయి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## వారాహి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

గజ్వేల్ :02 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ వారాహి అమ్మ వారి ట్రస్టు వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వారాహి దేవి సమేత ప్రత్యంగిరా దేవి, శరభేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి,భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు.శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా వేద పండితులు,శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృ శ్రీ మమతమ్మ మాట్లాడుతూ వారాహి అమ్మ వారి ఏకశిలా విగ్రాహమని దేశంలోనే అరుదైన ప్రతిమ అని, ఎన్నో శక్తులు కలిగిన వారాహి అమ్మవారి దర్శనం చేసుకుంటే కష్టాలు తొలిగి,జీవితం సుకమయమవుతుందని అన్నారు.



### అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

# అందించడం ప్రభుత్వ లక్ష్యం.

### - టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి




సంగారెడ్డి ప్రతినిధి మే 02 (ప్రజా కలం):

అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిం చడమే లక్ష్యమని టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా సంగారెడ్డి పీఎస్ఆర్ గార్డెన్ లో నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహిళలకు ఉచితంగా మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ కలెక్షన్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకే ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు 195.18 కోట్ల విలువైన బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో డిఆర్డివో జ్యోతి, ఆర్డిఓ రాజేందర్, సంగారెడ్డి , సదాశివపేట మున్సిపల్ చైర్మన్లు కూన వనిత, అంజమ్మ, మున్సిపల్ కౌన్సిలర్ లు ,సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రనాయక్, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి, శివాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# బతుకమ్మకుంటలో పదెకరాల చెరువు ఉండేది: హైడ్రా కమిషనర్

హైదరాబాద్, మే 2 (ప్రజాకలం) :వరదలు నివారించేందుకు హైకోర్టు తమకు అనుమతి ఇచ్చిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. హైకోర్టు డివిజన్ ఉత్తర్వులను పాటిస్తున్నామని రంగనాథ్ వెల్లడించారు. బతుకమ్మ కుంట వద్ద అసలు చెరువు లేదని ఎడ్ల సూధాకర్ పిటిషన్ వేశారని సూచించారు. సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం అక్కడ చెరువు ఉందని స్పష్టమైందన్నారు. సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం అక్కడ పదెకరాలు చెరువు ఉన్నట్లు తెలుస్తోందని పేర్కొన్నారు. చెరువు భూమికి తానే యజమాని అని ఎడ్ల సుధాకర్ రెడ్డి చెబుతున్నారు. బతుకమ్మ కుంట పునరుద్ధరించడంపై ఎడ్ల సుధాకర్ కోర్టుకు వెళ్లారని చెప్పారు. అసలు చెరువులో ఉన్న భూమికి పట్టాలు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు. చెరువులోని భూమిలో వ్యవసాయం చేసినట్లు సుధాకర్ రెడ్డి చెబుతున్నారు. చెరువును పూడ్చి కూడా వ్యవసాయం చేయవచ్చు.. అలా చేసినంత మాత్రాన చెరువుకు యజమాని అయిపోరని రంగనాథ్ వెల్లడించారు.



# విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు

## విద్యుత్ శాఖ అధికారులకు సీఎం ఆదేశాలు

హైదరాబాద్, మే 2 (ప్రజాకలం) :తెలంగాణ రాష్ట్రంలో నూతన పారిశ్రామిక వాడలు, హైస్పీడ్ రైల్ కారిడార్లు, ట్రిపుల్ ఆర్ వంటి అభివృద్ధి ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో డిమాండ్‌కు తగిన విద్యుత్ సరఫరాకు అవసరమైన సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేంద్ర రెడ్డితో పాటు ఇంధన శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా ప్రాధాన్య క్రమంలో దరఖాస్తులు చేసుకున్న వారికి అనుమతులు ఇవ్వాలని అధికారులకు చెప్పారు. భారీ డేటా సెంటర్లకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సీఎం ఆదేశించారు.

సోలార్ పవర్ పైన స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. సోలార్ స్టౌల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని వివరించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ల పక్కనే సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పైలట్ ప్రాజెక్ట్ కింద భూమి అందుబాటులో ఉన్న చోట ఉమ్మడి జిల్లాలో రెండు సబ్ స్టేషన్ల పక్కన ప్రయోగాత్మకంగా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టే 18 సోలార్ పవర్ ప్లాంట్లు (హైదరాబాద్ మినహా ఉమ్మడి తొమ్మిది జిల్లాల్లో జిల్లాకు రెండు చొప్పున) నిర్మాణానికి నోడల్ అధికారులను నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

విద్యుత్ శాఖలో సరఫరా లోపాలు, మెరుగైన విద్యుత్ సరఫరాకు ఏఐ సాంకేతికతను వినియోగించుకోవాలని వెల్లడించారు. తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ Rythu Discomలో చేరికపై ఉద్యోగులు, సిబ్బందికి ఉన్న అపోహాలు తొలగించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# నత్త నడక సాగుతున్న గ్రామ పంచాయతీ భవనం

## -అధికారులపై ప్రజా ప్రతినిధుల ఆగ్రహం

మెదక్ మే 02(ప్రజాకలం ప్రతినిధి)మెదక్ జిల్లా మెదక్ మండలం లోని చీపురు దుబ్బ తండాలో ఎన్ ఆర్ ఈ జి ఎస్,జాతీయ ఉపాధి పథకం ద్వారా గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనం కోసం నిర్మాణం చేపట్టారు. సుమారు 8 నెలల క్రితం ప్రారంభించగా ఇప్పటి వరకు నాత్త నడక సాగుతున్నాయి.

నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవన పనులు దీర్ఘకాలంగా జాప్యం అవుతున్నాయని గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ప్రారంభించిన గ్రామపంచాయతీ భవనానికి అధికారులు నిర్లక్ష్య కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. సర్పంచ్ పాలకమండలితో కలిసి గ్రామ సభలు నిర్వహించాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సరైన సదుపాయాలు లేక గ్రామ సభలకు వచ్చిన వారి అవస్థలు అంతో ఇంతో కాదని వారు తెలిపారు. సుమారు 8 నెలలు గడుస్తున్న అధికారులు నూతన భవనాని చూడకపోవడం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలని గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు కొడుతున్నారు.



# లక్షల ఫోన్లలో ఒకేసారి సైరన్ శబ్దం

దమ్మపేట, మే 02 (ప్రజాకలం) :

శనివారం ఉదయం 11:46 ని.లకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది మొబైల్ ఫోన్లలో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో సైరన్ మోగింది. అయితే దీని గురించి ప్రజలు భయపడడం లేదా కంగారు పడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భారతదేశం, తన స్వదేశీ




సాంకేతిక పరిజ్ఞానాన్నిఉపయోగించి, తమ పౌరుల కొరకు తక్షణ విపత్తు నిర్వహణ హెచ్చరిక సేవ గురించి సెల్ బ్రాడ్‌ఓఓఅఅ;కాస్ట్‌ఓఓఅఅ;ను ప్రారంభించింది అప్రమత్త మైన పౌరులు, సురక్షితమైన దేశం. ఈ సందేశాన్నిస్వీకరించిన తర్వాత ప్రజలు ఎలాంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరంలేదు.

ఇది ఒక పరీక్షా సందేశం–భారత ప్రభుత్వం, అనే సందేశంతో పెద్ద శబ్దం చేసుకుంటూ సైరన్ మోగింది. భవిష్యత్తులో ఏదైనా ప్రకృతి విపత్తులు అంటే వరదలు, తుఫానులు, భూకంపాలు వంటివి వచ్చినప్పుడు, ప్రజలందరినీ ఒకేసారి అప్రమత్తం చేయడానికి ప్రభుత్వం 'సాచెట్' (SACHET_ అనే కొత్త సిస్టం తయారు చేసింది. ఇది సరిగ్గా పనిచేస్తుందో లేదో తెలుసుకోవడానికి టెలికమ్యూనికేషన్ శాఖ, విపత్తు నిర్వహణ సంస్థ కలిసి ఈ పరీక్షను నిర్వహిస్తున్నాయి. ఈ అత్యవసర హెచ్చరిక వ్యవస్థ Common Alerting Protocol (CAP) ఆధారంగా పనిచేస్తుంది. అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ సిఫార్సు చేసిన ఈ టెక్నాలజీ ప్రస్తుతం దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమల్లో ఉంది.

దీనివల్ల లాభం ఏంటంటే

ఏదైనా ప్రమాదం పొంచి ఉన్నప్పుడు సెకన్ల వ్యవధిలో వేలమందికి సమాచారం చేరుతుంది. వరదలు లేదా తుఫానులు వచ్చే ముందు హెచ్చరికలు పంపడం ద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చు. ప్రమాదం ఉన్న ప్రాంతంలో ఉన్న ఫోన్లకు మాత్రమే ఈ మెసేజ్ లు వెళ్లేలా ఈ టెక్నాలజీని రూపొందించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో 'మాయాజాలం'

## హైకోర్టు ఆదేశాలు బేఖాతరు,అర్హులైన వారికి మొండి చేయి

## భూమి ఇచ్చిన లబ్దిదారులకు అన్యాయం,స్థానికతరులకు ఇండ్లు

కంటోన్మెంట్, మే 02 : ప్రజా కలంప్రతినిధి

ప్రభుత్వం నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని రసూల్ పుర కృష్ణా నగర్ కట్ట మైసమ్మ ప్రాంతంలో 30 ఏళ్లుగా నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తూ, స్థానికేతరులకు ఇళ్లను కట్టబెట్టడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం,ప్రజా ప్రతినిధుల జోక్యంతో తమకు దక్కాల్సిన ఇళ్ల ఇతరుల పాలయ్యాయని బాధితులు బోరున విలపించారు.

30 ఏళ్ల గడుస్తున్నా తీరని నిరీక్షణ

కట్ట మైసమ్మ ప్రాంతంలో గత 30 ఏళ్లుగా సుమారు 235 కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు బాధితులు తెలిపారు. 1995లో ఎన్టీఆర్ హయాంలో పట్టాలు పంపిణీ చేయగా, వంబే పథకంలో ఇళ్లు నిర్మించారని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 3.5 ఎకరాల విస్తీర్ణంలో పాత ఇళ్లను కూల్చివేసి 484 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించారని స్థానికులు తెలిపారు, అయితే ఇక్కడే అసలు కథ మొదలైంది. కేవలం 135 మంది పట్టాదారులకు మాత్రమే ఇళ్లు కేటాయించి, మిగతా వారిని విస్మరించారని తెలిపారు.

?ఆర్టీఐ (=×) ద్వారా బయటపడ్డ నిజాలు

?డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ పంపిణీలో భారీ ఎత్తున అవినీతి చోటుచేసుకుందన్నారు.అధికారుల అండ దండలతో 50కి పైగా ఇళ్లను ఒక్కొక్కటి రూ. 15 నుంచి 20 లక్షలకు విక్రయించారని ఆరోపించారు.





సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన ఆధారాల ప్రకారం, ప్రస్తుతం 24 ఇళ్లు ఖాళీగా ఉన్నప్పటికీ, అర్హులకు వాటిని కేటాయించడం లేదని, గతంలో నవీన్ మిట్టల్ కలెక్టర్‌గా ఉన్న సమయంలో జరిగిన సర్వేలను సైతం ప్రస్తుత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు.

కోర్టుకెక్కిన బాధితులు

న్యాయం కోసం బాధితులు 2019లో హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ పోరాటం తర్వాత ఈ ఏడాది ఏప్రిల్ 2న హైకోర్టు బాధితులకు అనుకూలంగా తీర్పునిచ్చింది. 21 మంది పిటిషనర్లతో పాటు అర్హులైన 100 మందికి వెంటనే ఇళ్లు కేటాయించాలని ఆదేశించినప్పటికీ, అధికారులు కోర్టు ఉత్తర్వులను అమలు చేయడం లేదని అడ్వకేట్ అబుల్ పేర్కొన్నారు.

ప్రజాప్రతినిధుల వైఖరిపై విమర్శలు

గత ప్రభుత్వం చేసిన తప్పులే ప్రస్తుత ప్రభుత్వం కూడా చేస్తోంది అని బాధితులు విమర్శిస్తున్నారు. గతంలో మానవతా దృక్పథంతో వ్యవహరించిన నేతలు, ఇప్పుడు పదవులు వచ్చాక కళ్ళు మూసుకుపోయాడని వారు మండిపడ్డారు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మారేడుపల్లి, రసూల్ పుర, ఎల్ఐసి క్వార్టర్స్ పరిధిలోనూ ఇదే తరహా అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ సైతం నోరు మెదపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పదవి కంటే ముందు ప్రజల కోసం స్వచ్ఛందంగా టాయిలెట్స్ నిర్మాణం చేశారని గుర్తు చేశారు. కానీ పదవి వచ్చాక పేదలకు జరుగుతున్న అన్యాయం పై ప్రశ్నించడం లేదన్నారు.?తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని, అవసరమైతే అన్ని ఆధారాలను బయట పెడతామని సుదర్శన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ ప్రెసిడెంట్ మందుల శ్రవణ్, జి.ఎస్ సతీష్, పద్మ, సత్తెమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న బాలికకు ఆర్థిక సాయం

మల్కాజిగిరి,మే 02(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి నియోజకవర్గం వినాయక నగర్ డివిజన్ కు చెందిన రక్షిత అనే 6 సంవత్సరాల బాలిక మొదటి అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తలకు తీవ్ర గాయాలై న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారి హాస్పటల్ ఖర్చుల నిమిత్తం వినాయక నగర్ కు చెందిన అండ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ బోడిగం శ్రీనివాస్ గౌడ్ పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో ఉన్న వారు ప్రమాదవశాత్తు ఇలా జరగడం వలన వారి చికిత్స కోసం మాకు తోచిన సహాయాన్ని హాస్పిటల్ కి వెళ్లి అందించడం జరిగిందని చెప్పారు. శ్రీనివాస్ గౌడ్ చేసిన సహాయాన్ని పలువురు స్థానికులు అభినందిస్తున్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by KALAKONDA RAMAKRISHNA, Printed at TEJOMAI PUBLICATION, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com